పేదరికం న్యాయానికి అడ్డుకాకూడదు.. ప్రతిఒక్కరికీ ఉచిత న్యాయ సేవలు



3లో

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి


3లో

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 03 సంచిక - 317 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 10 నవంబర్ 2026

పరకాల పూర్వ వైభవమే నా లక్ష్యం!

పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

పరకాల గడ్డపై పుట్టిన బిడ్డగా.. ఈ ప్రాంత రుణం తీర్చుకుంటా..: పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి



(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి): పరకాల పట్టణానికి పూర్వ వైభవాన్ని తీసుకురావడమే తన ప్రధాన లక్ష్యమని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. పరకాల పట్టణం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని, కానీ ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగకపోవడం బాధ కలిగిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం తన ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమానికి హాజరైన సందర్భంగా పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. పరకాల పట్టణ అభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యతో, ఒక రాజకీయ పార్టీ బాధ్యతో కాదని, ఇది పట్టణ ప్రజలందరి సమష్టి బాధ్యత అని పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.కుల సంఘాలు, విద్యార్థి సంఘాలు, వాణిజ్య వ్యాపారులు, పారిశ్రామికవేత్తలు, ఉద్యోగులు, తెలంగాణ ఉద్యమకారులు, సామాజిక కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు ఇలా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకొచ్చి పరకాల అభివృద్ధికి కృషి చేస్తామని వెల్లడించారు. అభివృద్ధి విషయంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరినీ కలుపుకొని ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

అందరినీ కలుపుకొని అభివృద్ధి బాటలోకి..

పరకాల పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావాలనే లక్ష్యంతో గండ్ర రమణారెడ్డి, మధుసూదనాచారి, నాగూర్ల వెంకన్న, మోలుగురీ భిక్షపతి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ తదితరులతో కలిసి సమష్టిగా పనిచేస్తామని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వ్యక్తిగత రాజకీయ ప్రయోజనాలకు, పార్టీల మధ్య విభేదాలకు తావులేకుండా పట్టణ అభివృద్ధే ఏకైక ఎజెండాగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. పట్టణంలోని అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని అభివృద్ధికి అవసరమైన కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందన్నారు. వ్యాపార రంగం అభివృద్ధి చెందితే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, విద్యారంగం బలోపేతమైతే విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని, కార్మికులు, కర్షకుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తే పట్టణంతో పాటు పరిసర గ్రామాల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు.

పరకాల రుణం తీర్చుకుంటా..

"నేను పరకాల గడ్డపై పుట్టిన బిడ్డను. ఈ ప్రాంతంలోనే పెరిగి, ఈ ప్రాంత ప్రజల మధ్య ఒక నాయకుడిగా ఎదిగాను. నాకు ఈ ప్రాంతం ఎంతో ఇచ్చింది. ఈ ప్రాంత ప్రజల అభిమానం, ఆదరణ వల్లే ఈ స్థాయికి చేరుకున్నాను. అందుకే పరకాల ప్రాంతానికి నా వంతుగా ఏదైనా చేయాలనే బలమైన సంకల్పం ఉంది. ఈ గడ్డపై పుట్టిన వ్యక్తిగా పరకాల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఉంది. పరకాల పట్టణం తిరిగి పూర్వ వైభవాన్ని సంతరించుకునే వరకు నా వంతు కృషి కొనసాగిస్తా" అని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగంగా పేర్కొన్నారు.


అభివృద్ధికి రాజకీయాలు అడ్డుకాకూడదు..

పరకాల అభివృద్ధి విషయంలో రాజకీయ విభేదాలు పక్కనపెట్టి అందరూ ఒక్కటవ్వాల్సిన సమయం ఆసన్నమైందని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణంలోని సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, వ్యాపారవేత్తలు, మేధావులు, యువత సమన్వయంతో ముందుకు రావాలని సూచించారు.పరకాల పట్టణానికి ఒకప్పుడు ఉన్న ప్రత్యేక గుర్తింపు, వ్యాపార ప్రాధాన్యత, సామాజిక ఐక్యత, అభివృద్ధి ప్రస్థానం తిరిగి రావాలంటే సమష్టి కృషి అవసరమని పేర్కొన్నారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా కార్యాచరణతో అభివృద్ధి సాధించాలన్నదే తన ఆకాంక్షగా వెల్లడించారు.పరకాల అభివృద్ధి కోసం వ్యక్తులు, సంఘాలు, రాజకీయ నాయకులు అనే తేడా లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని, పట్టణానికి పూర్వ వైభవం తీసుకురావడమే తన సంకల్పమని పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం పట్టణంలో చర్చనీయాంశంగా మారాయి.

వైవాహిక బంధానికి పవన్ కల్యాణ్

దంపతుల ముగింపు

- వైవాహిక బంధానికి పవన్ కల్యాణ్ అన్నా కొణిదెల ముగింపు!
- పరస్పర అంగీకారంతో విడిపోవాలని నిర్ణయం
- పిల్లల బాధ్యతలు కొనసాగిస్తాం.. వ్యక్తిగత గోప్యతను గౌరవించండి



అమరావతి,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్, ఆయన భార్య అన్నా కొణిదెల తమ వైవాహిక బంధానికి ముగింపు పలకాలని నిర్ణయించుకున్నారు. పరస్పర అవగాహన, గౌరవంతో విడిపోతున్నట్లు ఇద్దరూ సంయుక్త ప్రకటన విడుదల చేశారు.జీవితంలో ఎంతోకాలం కలిసి ప్రయాణించిన తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామని వారు వెల్లడించారు. భార్యాభర్తల బంధం ముగిసినప్పటికీ మంచి స్నేహితులుగా కొనసాగుతామని తెలిపారు. తమ పిల్లలకు అంకితమైన తల్లిదండ్రులుగా బాధ్యతలు నిర్వర్తిస్తామని, వారి సంతోషం, మిగతా2లో...

పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌ను

ఖండించిన కేటీఆర్

- కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అడ్డుకోవడం అప్రజాస్వామికమని విమర్శ



హైదరాబాద్,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): కొడంగల్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించారు. కోస్గిలో మృతి చెందిన పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు, అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వెళ్తున్న నరేందర్‌రెడ్డిని పరిగి బహార్‌పేట్ చౌరస్తా వద్ద అరెస్ట్ చేయడం మిగతా2లో...

తెలంగాణలో జనగణనకు

ముహూర్తం ఖరారు

- జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనాభా లెక్కల సేకరణ.. జనవరి 10 నుంచి స్వీయ జనగణనకు అవకాశం



హైదరాబాద్,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో జనగణన-2027 నిర్వహణకు ప్రభుత్వం తేదీలను ఖరారు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జీఓ ఎంఎస్ నంబర్ 155ను జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన జనగణన నోటిఫికేషన్‌ను రాష్ట్ర గెజిట్‌లో పునఃప్రచురిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో రెండో విడతలో భాగంగా జనాభా లెక్కల సేకరణను 2027 జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు నిర్వహించనున్నారు. అంతకుముందు ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకునేందుకు జనవరి 10 నుంచి 24 వరకు అవకాశం కల్పించారు. ఈ స్వీయ జనగణన ప్రక్రియను ప్రత్యేక యాప్, వెబ్‌సైట్ ద్వారా పూర్తి చేసుకోవచ్చు.స్వీయ జనగణన గడువు ముగిసిన అనంతరం జనవరి 25 నుంచి జనగణన సిబ్బంది ఇంటింటికీ వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలను సేకరిస్తారు. జనాభా లెక్కల సేకరణ పూర్తయిన తర్వాత వివరాల మిగతా2లో...



రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు

ఆరు నెలల జైలు శిక్ష

- కోర్టు ధిక్కరణ కేసులో హైకోర్టు తీర్పు.. అప్పీల్ కోసం నాలుగు వారాలపాటు శిక్ష అమలు నిలిపివేత

హైదరాబాద్,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): కోర్టు ఆదేశాలను ఉద్దేశపూర్వకంగా అమలు చేయలేదని తేల్చిన తెలంగాణ హైకోర్టు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డికి ఆరు నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధించింది. జస్టిస్ కె. లక్ష్మణ్ ఈ మేరకు కోర్టు ధిక్కరణ పిటిషన్‌పై తీర్పు మిగతా2లో...

అందరి సహకారంతోనే కరీంనగర్ అభివృద్ధి

- రాజకీయాలకు అతీతంగా పనిచేద్దాం: బండి సంజయ్, పొన్నం ప్రభాకర్


2లో

జనవరిలో ఐదు రాష్ట్రాల

ఎన్నికల నగారా!

- యూపీ, పంజాబ్, గోవా, మణిపూర్, ఉత్తరాఖండ్‌లో అసెంబ్లీ ఎన్నికలు



2లో

డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు!

రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు.. ప్రజల అండ ఉంటే మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తా

కేసీఆర్ అప్పులు, తప్పులకు రూ.2 లక్షల కోట్లకు పైగా చెల్లించాం: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): ఎవరు అడ్డొచ్చినా ఎదురించి కొడంగల్‌కు కృష్ణా జలాలు తీసుకొస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి కొడంగల్ బీడు భూములకు నీరందించి పచ్చని పంటలు పండించే బాధ్యత తనదని పోలేపల్లి ఎల్లమ్మ తల్లిపై ప్రమాణం చేసి చెప్పారు. ప్రజల అండ ఉంటే ఢిల్లీలో మోదీనైనా, కేడీనైనా ఎదిరిస్తానని అన్నారు.వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో సోమవారం ప్రభుత్వం నిర్వహించిన రైతు మేళాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, మంత్రులతో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులను ప్రారంభించి మాట్లాడారు.**పాలమూరు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు** బూర్గుల రామకృష్ణారావు నుంచి ఎంతోమంది ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహించినా వలసలు ఆగలేదని రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రాజెక్టులు పూర్తికాక, పొలాలకు నీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడ్డారని తెలిపారు. కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను పదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. పాలమూరు ప్రజలు భుజాలపై మోసిన కేసీఆర్ చివరకు గజ్వేల్‌కు వెళ్లిపోయారని వ్యాఖ్యానించారు. **రూ.8.11 లక్షల కోట్ల అప్పులు** పదేళ్లలో కేసీఆర్ రూ.8.11 లక్షల కోట్ల అప్పులు చేశారని సీఎం ఆరోపించారు. గత ప్రభుత్వ అప్పులు, తప్పులకు ఈ 34 నెలల్లో రూ.2 లక్షల కోట్లకు పైగా చెల్లించామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు 2024 జనవరి నుంచి ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు చెల్లిస్తున్నామని చెప్పారు. అసెంబ్లీలో చర్చకు రావాలని పిలిచినా కేసీఆర్ రావడం లేదని విమర్శించారు.**రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు** మక్తల్- నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభిస్తుంటే కేసీఆర్, కేటీఆర్ అడ్డుకుంటున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కొడంగల్‌ను విద్యా కేంద్రంగా అభివృద్ధి చేస్తున్నామని, ఉన్నత చదువుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే రూ.9 వేల కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించామని చెప్పారు.**సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం** సంక్రాంతి తర్వాత ప్రజాబలం పేరుతో ప్రజల్లోకి వస్తామని సీఎం ప్రకటించారు. ఎల్‌నినో ప్రభావాన్ని అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాబలంతో సునామీ సృష్టిస్తామని, ఆ సునామీలో మోదీ, కేడీ కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. జర్నలిస్టులు అధైర్యపడవద్దని, వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.

తెలంగాణలో జనగణనకు ముహూర్తం ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

పరిశీలన, సవరణల కోసం మార్చి 1 నుంచి 5 వరకు పునఃపరిశీలన ప్రక్రియ నిర్వహిస్తారు.

ఈ జనగణనకు 2027 మార్చి 1వ తేదీ అర్ధరాత్రి 12 గంటలను ప్రామాణిక తేదీగా నిర్ణయించారు.కేంద్ర హోంశాఖ పరిధిలోని రిజిస్ట్రార్ జనరల్, జనగణన కమిషనర్ కార్యాలయం జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ షెడ్యూల్‌ను ప్రకటించింది.

ఉత్తర్వులను అన్ని శాఖల అధికారులు, జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, జనగణన అధికారులకు పంపించారు.ఇప్పటికే తొలి విడతలో భాగంగా ఇళ్ల జాబితా తయారీ, గృహ గణన ప్రక్రియను మే 11 నుంచి జూన్ 9 వరకు నిర్వహించారు. ప్రస్తుతం రెండో విడత జనాభా లెక్కల సేకరణకు అవసరమైన ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. జనగణన ద్వారా సేకరించే వివరాలు ప్రభుత్వ పథకాల రూపకల్పన, అభివృద్ధి ప్రణాళికలు, వనరుల కేటాయింపులకు ఉపయోగపడనున్నాయి.

అందరి సహకారంతోనే కరీంనగర్ అభివృద్ధి

కరీంనగర్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేయాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. అభివృద్ధి పనులకు కొందరు కావాలనే అడ్డంకులు సృష్టిస్తున్నారని విమర్శించారు. డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.17 కోట్లు, పట్టణ సవాళ్ల నిధి కింద రూ.80 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నికల వరకే రాజకీయాలని, ఆ తర్వాత జిల్లా అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నగరంలోని 23, 25, 26, 46వ డివిజన్లలో రూ.4.5 కోట్లతో చేపట్టనున్న డ్రైనేజీ, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు బండి సంజయ్, పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. మేయర్ కొలగాని శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కృత్రిమ మేధ ఆధారిత దాడులతో ఆర్థిక సంస్థలకు ముప్పు: సీపీ సజ్జనార్



హైదరాబాద్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, త్వరిత వస్తు సరఫరా సంస్థలు తమ సైబర్ భద్రతను మరింత బలోపేతం చేసుకోవాలని సీపీ సజ్జనార్ సూచించారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా సైబర్ నేరగాళ్లు కొత్త పద్ధతుల్లో దాడులకు పాల్పడుతున్నారని, ముఖ్యంగా కృత్రిమ మేధ ఆధారిత దాడుల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.కృత్రిమ మేధ సాధనాలతో సంస్థల నెట్‌వర్క్‌లలోని లోపాలను గుర్తిస్తున్న నేరగాళ్లు, చెల్లింపు వ్యవస్థలను దుర్వినియోగం చేసి ఇతరుల ఖాతాల ద్వారా నగదును మళ్లిస్తున్నారని తెలిపారు. వినియోగంలో లేని పాత సాంకేతిక అనుసంధానాలను తొలగించాలని, సాఫ్ట్‌వేర్‌ను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. అనుమానాస్పద లావాదేవీలను గుర్తించే వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాలని, ఉద్యోగులకు సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని కోరారు.సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు ముందస్తు పరీక్షలు నిర్వహించాలని, ఐటీ, సైబర్ భద్రతా బృందాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. సైబర్ మోసానికి గురైన వారు వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేయాలని లేదా cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని సజ్జనార్ తెలిపారు.

దీపావళి పాగతో క్షీణించిన గాలి నాణ్యత!

- **విజయవాడలో 112 డెసిబుల్స్‌కు చేరిన శబ్ద తీవ్రత.. ఢిల్లీలో 400కు ఎక్యూఐ**



అమరావతి,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):దీపావళి సందర్భంగా బాణసంచా కాల్చడంతో ఆంధ్రప్రదేశ్‌లో వాయు, శబ్ద కాలుష్యం పెరిగింది. విశాఖపట్నం, రాజమహేంద్రవరం నగరాల్లో గాలి నాణ్యత క్షీణించింది. రాష్ట్రంలోని 15 ప్రాంతాల్లో గాలి నాణ్యత సూచీ (ఎక్యూఐ) 101 నుంచి 200 మధ్య నమోదైంది.విశాఖపట్నంలో గరిష్ఠ శబ్ద తీవ్రత 111 డెసిబుల్స్‌కు చేరగా, విజయవాడలో 112 డెసిబుల్స్ నమోదైంది. తిరుపతిలో అత్యధికంగా 191 ఎక్యూఐ నమోదైంది. నెల్లూరులో 175, శ్రీకాకుళంలో 170, ఏలూరులో 118గా నమోదయ్యాయి. అమరావతి, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రాంతాల్లోనూ గాలి నాణ్యత ఒక్కసారిగా పడిపోయింది.దేశ రాజధాని ఢిల్లీలో ఎక్యూఐ 400కు చేరడంతో పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఉత్తరప్రదేశ్‌లోని లోనీలోనూ గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి పడిపోయింది. పీఎం2.5, పీఎం10 ధూళి కణాల స్థాయిలు అధికంగా నమోదయ్యాయి.ఎక్యూఐ 101 నుంచి 200 మధ్య ఉంటే ఆస్తమా, ఊపిరితిత్తులు, గుండె సంబంధిత సమస్యలు ఉన్నవారికి శ్వాసకోశ ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. కాలుష్యాన్ని పర్యవేక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా గాలి నాణ్యత, శబ్ద తీవ్రత కొలిచే కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఏపీ కాలుష్య నియంత్రణ మండలి వెల్లడించింది. విశాఖలో కాలుష్యాన్ని వెదజల్లే పరిశ్రమలపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు తెలిపింది.

వైవాహిక బంధానికి పవన్ కల్యాణ్ దంపతుల ముగింపు

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమమే తమ ఉమ్మడి ప్రాధాన్యమని పేర్కొన్నారు.ఈ వ్యక్తిగత మార్పును అర్థం చేసుకుని, తమ గోప్యతను గౌరవించాలని ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులను కోరారు. ఇంతకాలం తమకు అండగా నిలిచిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విడిపోవడానికి గల కారణాలను మాత్రం సంయుక్త ప్రకటనలో వెల్లడించలేదు. పవన్ కల్యాణ్, అన్నా 2013 సెప్టెంబర్ 30న వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

జనవరిలో ఐదు రాష్ట్రాల ఎన్నికల నగారా!

న్యూఢిల్లీ,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్):దేశంలోని ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను వచ్చే ఏడాది జనవరి మొదటి అర్ధభాగంలో ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఉత్తరప్రదేశ్, పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్, గోవా రాష్ట్రాల్లో 2027లో ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లను ముమ్మరం చేసింది.ఎన్నికల సన్నద్ధతను పరిశీలించేందుకు ఎన్నికల సంఘం ఉన్నతాధికారుల బృందాలు ఆయా రాష్ట్రాల్లో పర్యటిస్తున్నాయి. పంజాబ్, ఉత్తరాఖండ్, మణిపూర్‌లో పర్యటనలు పూర్త య్యాయి. ఉత్తరప్రదేశ్‌లో ఒక పర్యటన పూర్తికాగా, మరో రెండు పర్యటనలు నిర్వహించాల్సి ఉంది. గోవాలో పర్యటన ఇంకా జరగాల్సి ఉంది. ఈ నెలాఖరులోగా అధికారుల పర్యటనలు పూర్తయ్యే అవకా శం ఉంది.ఆ తర్వాత ప్రధాన ఎన్నికల కమిషనర్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లు ఐదు రాష్ట్రాల్లో పర్యటించి ప్రభుత్వ ఉన్నతాధికారులు, పోలీసు అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశ మవుతారు. శాంతిభద్రతలు, పోలింగ్ కేంద్రాలు, ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను సమీక్షిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో అధిక నియోజకవర్గాలు ఉండటంతో పలు విడతల్లో పోలింగ్ నిర్వహించే అవకాశం ఉంది. పంజాబ్, గోవా, ఉత్తరాఖండ్‌లో ఒకే విడతలో ఎన్నికలు జరిగే అవకాశమున్నట్లు సమాచారం. అయితే ఎన్నికల తేదీలు, పోలింగ్ విడతలపై ఎన్నికల సంఘం ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు.

రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు ఆరు నెలల జైలు శిక్ష

(మొదటి పేజీ తరువాయి)

వెలువరించారు. అయితే తీర్పుపై అప్పీల్ చేసుకునేందుకు వీలుగా శిక్ష అమలును నాలుగు వారాలపాటు నిలిపివేశారు.**నిషేధిత భూముల జాబితా నుంచి తొలగించాలని వినతి** రిజిస్ట్రేషన్ చట్టం 1908లోని సెక్షన్ 22-ఏ ప్రకారం నిషేధిత ఆస్తుల జాబితాలో ఉన్న తమ భూములను తొలగించాలని కొందరు బాధితులు అధికారులను కోరారు. ఈ వినతిని పరిశీలించి 60 రోజుల్లో నిర్ణయం తీసుకోవాలని 2025 ఆగస్టులో హైకోర్టు కలెక్టర్‌ను ఆదేశించింది. అయినప్పటికీ నిర్దేశిత గడువులో చర్యలు తీసుకోకపోవడంతో బాధితులు 2025 అక్టోబర్ 15న కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు.**అధికారుల వివరణపై న్యాయస్థానం అభ్యంతరం** కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలైన తర్వాతే అధికారులు బాధితులకు నోటీసులు జారీ చేసి, 2026 ఫిబ్రవరి 26న వారి వినతిని తిరస్కరించారు. అనంతరం జూలై 8న మరోసారి తిరస్కరణ ఉత్తర్వులు జారీ చేశారు. విచారణ సందర్భంగా కలెక్టర్ సమర్పించిన వివరణలోని అంశాలు, అధికారిక రికార్డుల్లోని వివరాల మధ్య వ్యత్యాసాలను న్యాయస్థానం గుర్తించింది. ఆర్డీఓ, తహసీల్దార్ తదితరుల విచారణకు సంబంధించిన పత్రాల్లో సంతకాలు లేకపోవడాన్ని కూడా ప్రస్తావించింది.కోర్టు ఆదేశాలను తెలిసి కూడా అమలు చేయడంలో ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యం వహించారని పేర్కొంటూ కలెక్టర్‌కు ఆరు నెలల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది. ఉన్నత న్యాయస్థానంలో అప్పీల్ చేసుకునేందుకు నాలుగు వారాలపాటు శిక్ష అమలును నిలిపివేసింది.

పట్నం నరేందర్ రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, నిరంకుశ వైఖరికి నిదర్శనమని కేటీఆర్ మండిపడ్డారు. కష్టాల్లో ఉన్న కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా అని నిలదీశారు.ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ, ప్రతిపక్ష నాయకుల గొంతు నొక్కుతోందని కేటీఆర్ అన్నారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే పాలనగా మార్చుకుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఇలాంటి కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన, కార్యకర్తల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. పట్నం నరేందర్‌రెడ్డిని వెంటనే, ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

చర్చలు, దౌత్యంతోనే యుద్ధానికి పరిష్కారం!

- **జెలెన్‌స్కీతో ఫోన్‌లో మాట్లాడిన ప్రధాని మోదీ**
- **శాంతి ప్రయత్నాలకు భారత్ పూర్తి సహకారం.. భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై చర్చ**



న్యూఢిల్లీ,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): రష్యాఉక్రెయిన్ యుద్ధానికి చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే పరిష్కారం లభిస్తుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన ఆయన.. యుద్ధానికి శాంతియుత పరిష్కారం సాధించే ప్రయత్నాలకు భారత్ సహకరించేందుకు సిద్ధంగా ఉందని తెలిపారు.ఈ సందర్భంగా యుద్ధంలో తాజా పరిణామాలు, మానవతా సమస్యలపై జెలెన్‌స్కీ తన అభిప్రాయాలను మోదీతో పంచుకున్నారు. భారత్ ఎప్పుడూ మానవతా దృక్పథంతో వ్యవహరిస్తుందని, వివాదాలను చర్చలు, దౌత్యం ద్వారానే పరిష్కరించుకోవాలన్నది తమ వైఖరి అని ప్రధాని పునరుద్ఘాటించారు.**ద్వైపాక్షిక సంబంధాల బలోపేతంపై చర్చ** భారత్, ఉక్రెయిన్ మధ్య వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత విస్తరించుకునే అంశాలపైనా ఇరువురు నేతలు చర్చించారు. రెండు దేశాల ప్రజలకు పరస్పర ప్రయోజనం కలిగేలా సంబంధాలను బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు.ఫోన్ సంభాషణ అనంతరం మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో స్పందిస్తూ.. జెలెన్‌స్కీతో ఫలవంతమైన సంభాషణ జరిగిందని తెలిపారు. యుద్ధ పరిణామాలు, మానవతా అంశాలు, శాంతి పునరుద్ధరణకు జరుగుతున్న ప్రయత్నాలపై ఆయన తన అభిప్రాయాలను పంచుకున్నారని పేర్కొన్నారు. శాంతియుత పరిష్కారం కోసం భారత్ అన్ని విధాలా సహకరించేందుకు కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు.**అబుదాబి చర్చల నేపథ్యంలో కీలక సంభాషణ** అబుదాబిలో నవంబర్ 10, 11 తేదీల్లో రష్యా, ఉక్రెయిన్, అమెరికా మధ్య చర్చలు జరగనున్న నేపథ్యంలో మోదీజెలెన్‌స్కీ ఫోన్ సంభాషణకు ప్రాధాన్యత ఏర్పడింది. యుద్ధానికి ముగింపు పలికే దిశగా దౌత్య ప్రయత్నాలు కొనసాగుతున్న సమయంలో భారత్ తన శాంతి వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

ఆవేదనతో ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి సంబరాలు జరుపుకున్న రబ్ధిదారులు


-సంబరాలకు హాజరైన గ్రామ సర్పంచి, వార్డ్ మెంబర్లు.

తొర్రూర్ ప్రతినిధి,నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులు ఇళ్లలో దీపావళి సంబరాలు జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ కవితా బాలకృష్ణ లబ్ధిదారులకు వెల్లడించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలంలోని గుర్తుర్ గ్రామ ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మాత్రం కొంత నిరాశకు గురవుతూ దీపావళి సంబరాలు జరుపుకున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ విషయానికి గల కారణాలు సంవత్సర కాలంలోనే ఇందిరమ్మ ఇళ్ళను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినప్పుడు తొందరగా వారి వద్ద డబ్బులు లేకున్నా బయట అప్పుడు తీసుకొని సంవత్సరం లోపల ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు కూడా చేసుకున్నామని సంవత్సరం నర అయినప్పటికీ కూడా ఇందిరమ్మ ఇంటి చివరి బిల్లులు రాక తెచ్చిన అప్పులు వడ్డీ కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని పలుమార్లు గ్రామ సర్పంచ్ ,కార్యదర్శినీ కూడా అడిగినప్పటికీ ఎవరి వద్ద నుండి కూడా సమాధానం రావడం లేదని ఇప్పటికైనా ఇల్లు పూర్తి





చేసుకున్న లబ్ధిదారులకు చివరి బిల్లు అందించి అప్పుల పాలు కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులకు ఉన్నదని అంటున్నారు. గత రెండు నెలల క్రితం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు మార్చి 31వ తేదీ వరకు పూర్తి చేసుకున్న ఇంటి నిర్మాణాల వారికి డబ్బులు చెల్లించారని అందులో కొందరు ఈ గ్రామం నుండి మార్చి 15 వరకే ఇల్లు పూర్తి చేసుకొని గృహప్రవేశాలు చేసినప్పటికీ కూడా వారికి కూడా బిల్లు రాలేదని అంటున్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి






రేవంత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఇందిరమ్మ గృహాల లబ్ధిదారులు దీపావళి వేడుకలు జరుపుకోవాలని చెప్పిన గ్రామ సర్పంచ్ వి. కవితా బాలకృష్ణ ఆదేశాల మేరకు లబ్ధిదారులు మాత్రం దీపావళి సంబరాలను సర్పంచ్ ,వార్డ్ మెంబర్లతో కలిసి సంబరాలు మాత్రం జరుపుకున్నారు. ఇప్పటికైనా అధికారులు చివరి బిల్లును ఇందిరమ్మ ఇంటి రబ్ధిదారులకు ఎప్పుడు చెల్లిస్తారో త్వరగా చెల్లిస్తే అప్పులకు వడ్డీ లేకుండా ఇబ్బందులు పడకుండా ఉంటామని వారు పేర్కొంటున్నారు. ఈ విషయాన్ని కార్యదర్శి, సర్పంచులకు కూడా విన్నవించామని అన్నారు.

యూఏఈలో తెలంగాణ యువతకు ఉద్యోగ అవకాశాలు

- నిర్మాణ రంగంలో పలు ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం


TELANGANA OVERSEAS MANPOWER COMPANY LIMITED
Department of Labour, Employment, Training and Factories, Government of Telangana
PRESS NOTE
Hyderabad, Dt: 07th Nov 2026

కరీంనగర్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శాఖ ఆధ్వర్యంలో విదేశీ మానవ వనరుల సంస్థ ద్వారా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో నిర్మాణ రంగానికి సంబంధించి హెల్పర్లు, వడ్రంగులు, ఇనుప పనివారు, మేస్త్రీల ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 22 నుంచి 42 ఏళ్ల వయస్సు, కనీసం రెండేళ్ల అనుభవం ఉన్నవారు అర్హులు.నెలకు రూ. 27 వేల నుంచి రూ. 35 వేల వరకు వేతనం చెల్లిస్తారు. ఉచిత వీసా, విమాన ప్రయాణం, వసతి, భోజనం, రవాణా సౌకర్యాలు కల్పిస్తారు. ఆసక్తి గల యువత 08035524946, 040-23342040 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. మరిన్ని వివరాలకు తెలంగాణ విదేశీ ఉపాధి సంస్థ వెబ్‌సైట్‌ను లేదా జిల్లా ఉపాధి కార్యాలయాన్ని సంప్రదించాలి.

కరీంనగర్‌లో ఘనంగా జిల్లా అలిమాత్ సదస్సు



కరీంనగర్, నవంబర్ 8 (పీసీడబ్ల్యూ న్యూస్): జమాతే ఇస్లామీ హింద్ మహిళా విభాగం ఆధ్వర్యంలో కరీంనగర్‌లోని కాశ్మీర్‌గడ్డలో జిల్లా ఆలిమాత్ సదస్సు, బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించారు. మాజీ కేంద్ర కార్యదర్శి నాసిరా ఖానమ్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ధార్మిక విద్యతో పాటు సామాజిక బాధ్యతలను కూడా నిర్వర్తించాలని సూచించారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచి విలువలు, ప్రార్థనలు నేర్పించాలని, వివాహాల్లో అనవసర ఖర్చులు తగ్గించి నిరాడంబరంగా నిర్వహించాలని కోరారు. మహిళలు ప్రేమ, వివేకం, క్షమాగుణంతో కుటుంబాల్లో ప్రశాంత వాతావరణం కల్పించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పలువురు మహిళా ప్రతినిధులు ప్రసంగించారు. వ్యాసరచన, నాత్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. అధ్యక్షురాలు నాసిరా ఖానమ్ ప్రార్థనతో సదస్సు ముగిసింది.

పేదరికం న్యాయానికి అడ్డుకాకూడదు.. ప్రతిఒక్కరికీ ఉచిత న్యాయ సేవలు

● న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్

హనుమకొండ, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): సమాజంలోని ప్రతి ఒక్కరికీ న్యాయం అందుబాటులో ఉండాలన్నదే న్యాయ సేవాధికార సంస్థ ప్రధాన లక్ష్యమని, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్కరూ న్యాయ సహాయానికి దూరం కాకూడదని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇన్‌చార్జ్ కార్యదర్శి, న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ స్పష్టం చేశారు. ముఖ్యంగా సంరక్షణ అవసరమైన బాలలకు చట్టపరమైన హక్కులు, రక్షణపై అవగాహన కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా వరంగల్ ప్రభుత్వ బాలుర పరిశీలక గృహంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ పాల్గొన్నారు. బాలలతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించడంతో పాటు, వారికి చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రతీక్ సిహాగ్ మాట్లాడుతూ.. న్యాయం పొందడం ప్రతి పౌరుడి హక్కు అని, అందుకు ఆర్థిక స్థితిగతులు అడ్డంకి



కాకూడదనే ఉద్దేశంతో ఉచిత న్యాయ సహాయ వ్యవస్థ పనిచేస్తోందని వివరించారు. పరిశీలక గృహంలో ఉన్న బాలలు గత అనుభవాలను పాఠాలుగా తీసుకుని, జీవితంలో మంచి మార్పు దిశగా అడుగులు వేయాలని ఆకాంక్షించారు. చట్టాలపై అవగాహన పెంచుకుని, విద్యను ఆయుధంగా చేసుకుని సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని సంపాదించుకోవాలని సూచించారు. కేవలం న్యాయ అవగాహనకే పరిమితం కాకుండా బాలలకు అందుతున్న సదుపాయాలపై కూడా న్యాయమూర్తి ప్రత్యేక దృష్టి సారించారు. పరిశీలక గృహంలోని వసతులు, పరిసరాల పరిశుభ్రత, భోజన నాణ్యత, వైద్య సేవలను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. బాలల సంరక్షణ, సంక్షేమం, హక్కుల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని స్పష్టం చేశారు. చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఆర్.సురేష్ మాట్లాడుతూ.. అర్హులైన పేదలకు, జువెనైల్ జస్టిస్ చట్టం పరిధిలోకి వచ్చే బాలలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయవాద సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కోర్టు వ్యవహారాల్లో న్యాయవాది సహాయం అవసరమైన వారు ఎలాంటి ఆర్థిక భారం లేకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని వివరించారు. అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.రజిని మాట్లాడుతూ.. బాలలు, మహిళలకు చట్టాలు కల్పిస్తున్న హక్కులు, రక్షణల గురించి వివరించారు. జీవితంపై ఆశావహ దృక్పథంతో ముందుకు సాగుతూ చదువు, వృత్తి నైపుణ్యాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని బాలలకు సూచించారు. సమస్యలు ఎదురైనప్పుడు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయ సేవలు, హెల్ప్‌లైన్ నంబర్లను ఎలా వినియోగించుకోవాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోమ్ సూపరింటెండెంట్ శ్రీదేవి, సిబ్బంది, పరిశీలక గృహంలోని బాలలు పాల్గొన్నారు.

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఉర్దూ జర్నలిస్టుల ఆహ్వానం



కరీంనగర్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ ప్రతినిధి బృందం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగాకలిసి, ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమానికి ఆహ్వానించింది. కార్యక్రమానికి హాజరవుతానని మంత్రి సానుకూలంగా స్పందించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు మంత్రికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో నిసార్ అహ్మద్ పర్వానా, సయ్యద్ అస్గర్ హుస్సేన్, సయ్యద్ షాకిర్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకు అతీతంగా గ్రామాభివృద్ధికి కృషి చేయాలి



కొత్తూరు(సి) అభివృద్ధి పనులు చూస్తుంటే ఆశ్చర్యం, ఆనందం కలుగుతోంది

ఎస్సీ, ఎస్టీ మహబూబాబాద్ జిల్లా మానిటరింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ కిషన్ నాయక్

కురవి, నవంబర్ 09(పిసిడబ్లూ న్యూస్): గ్రామాభివృద్ధి విషయంలో రాజకీయాలు, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని మహబుబాబాదు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గుగులోత్ కిషన్ నాయక్ సూచించారు.మహబూబాబాద్ జిల్లా కురవి మండలం కొత్తూరు(సి) గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో చేపడుతు న్న వివిధ అభివృద్ధి



కార్యక్రమాలను పరిశీలించిన కిషన్ నాయక్, గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. గతంతో పోలిస్తే గ్రామంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతుండటం అభినందనీయ మన్నారు. కొత్తూరు(సి) గ్రామ అభివృద్ధిని చూస్తుంటే తనకు ఆశ్చర్యంతో పాటు ఆనందం కలుగుతోందని తెలిపారు.గ్రామ సర్పంచ్ బాదావతు చిన్ని, ఉపసర్పం చ్ పగడాల కృష్ణారెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరును ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతిరోజూ ఉదయం గ్రామ పంచాయతీ కార్యాల యంలో ప్రజలకు అందుబాటులో ఉండటం, ప్రజలు తమ సమస్యలను తెలియజేస్తే వాటిని వెంటనే పరిష్కరి ంచేందుకు చర్యలు తీసుకోవడం మంచి పరిణామమని అన్నారు.గ్రామాభివృద్ధి అనేది ఒక్కరి బాధ్యత కాదని, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసినప్పుడే గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని కిషన్ నాయక్ పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు, డ్రైనేజీ, వీధుల అభివృద్ధి తదితర అంశాలపై నిరంతరం దృష్టి సారించాలని సూచిం చారు. పార్టీలకు, కులమతాలకు అతీతంగా గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి అభివృద్ధికి సహకరిం చాలని ఆయన కోరారు. రాజకీయ భేదాలు ఎన్నికల వరకే పరిమితం కావాలని, గ్రామ ప్రయోజనాల విషయంలో ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తూ కొత్తూరు(సి)ను మరింత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పగడాల క్రిష్ణా రెడ్డి.గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మలిశెట్టి వేణు.సర్పంచ్ భర్త బాదావతు సిరినాయక్.జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి మేఘన.ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిప్పరపల్లి వెంకన్న.మల్సూరు. గ్రామస్తులు పాల్గొన్నారు.

కరీములాహ్ షా దర్గాలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

- కరీంనగర్‌లో ఘనంగా ప్రార్థనలు.. స్వీట్ల పంపిణీ





కరీంనగర్, నవంబర్ 09(పిసిడబ్ల్యూ న్యూస్): తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్ ఆధ్వర్యంలో నగరంలోని కరీములాహ్ షా దర్గాలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గాలో ప్రత్యేక పూల చాదర్ సమర్పించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు సేవ చేయాలని ప్రత్యేక దుఆ (ప్రార్థనలు) నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం, మాజీ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేసి, దేశంలోనే ఉన్నతమైన రాష్ట్రంగా తీర్చిదిద్దాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ చైర్మన్ శ్రావణ్ నాయక్, కాంగ్రెస్ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లేయిఖ్ ఖాద్రీ, అహ్మద్ అలీ, అబ్దుల్ రహమాన్, ఎండీ చాంద్, జమీల్లొద్దీన్, హాజీభాయ్, కార్పొరేటర్లు నర్సింగారావు, మల్లేశం, జగన్ రెడ్డి, సలీమొద్దీన్, ముజాహిద్, అజ్మత్, బషీర్, మేరాజ్, అబ్దుల్ బారి, హనీఫ్, బొబ్బలి విక్టర్, సుంకరి గణపతి, రవీందర్ గౌడ్, రాజ్ కుమార్, జమాల్ సాబ్, షాకీర్, శుక్రొద్దీన్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

హరిపిరాల గ్రామంలో కనుల పండుగగా సదరు ఉత్సవాలు

- దున్నపోతులను కాళ్లపై నిలబెట్టి నృత్యాలు నిర్వహించారు.



తొర్రూరు ప్రతినిధి,నవంబర్ 09(పిసిడబ్లూ న్యూస్): మహబూబాబాద్ జిల్లా,తొర్రూరు మండలంలోని హరిపిరాల గ్రామంలో యాదవ కులస్తులు అత్యంత ప్రతిష్టాత్మకంగా సదరు ఉత్సవాన్ని దీపావళి పండుగ రోజున భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు .యాదవుల కులస్తులు ఐక్యతకు ఆత్మ గౌరవానికి ప్రతీకగా పిలిచే ఈ పండుగను తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర పండుగ గుర్తించినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి యాదవ్ సంఘాలు కృతజ్ఞతలు తెలిపాయి. ప్రతి సంవత్సరం గ్రామంలో ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని అన్నారు. యాదవ కులస్తులకే కాకుండా చూపరులను ఎంతగానో ఈ పండుగ ఆకర్షించిందని ఈ వేడుకలను తిలకించేందుకు జనం రావడం జరిగింది. యాదవ కులస్తులు సయ్యాటలు, యాదవ కులాలు తీర్మానాలు డబ్బు చప్పులకు దున్నపోతులను కాళ్లపై నిలబెట్టి నృత్యాలు నిర్వహించారు. యువకులు తమ పరాక్రమాన్ని ప్రదర్శించారు ఈ కార్యక్రమంలో యాదవ కులస్తులు , నాయకులు , అభిమానులు పాల్గొన్నారు గ్రామ ప్రజలు ఆసక్తికరంగా ఆనందకరంగా వీక్షించారు.

దేవాపూర్ జిపిలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల దీపావళి సంబరాలు

- గ్రామ సర్పంచ్ సీడం రాందాస్ తో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల సంబరాలు

- ముఖ్య అతిథిగా పాల్గొన్న కాసిపేట ఎంపీడీవో





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 9(పిసి డబ్ల్యూ న్యూస్ జర్నలిస్ట్ మనోహర స్వామి): తెలంగాణ రాష్ట్రంలో సర్పంచ్ ఎన్నికల అనంతరం మొదటిసారిగా వచ్చిన దీపావళి పండుగ. గ్రామస్తులతోపాటు ఇందిరమ్మ గృహ లబ్ధిదారులతో కలిసి సంబరాలు జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్ గ్రామ సర్పంచ్ సీడం రామదాస్ ఆనంద వ్యక్తం చేశారు. తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దేవాపూర్ గ్రామపంచాయతీ లోని పూర్తి అయిన ఇందిరమ్మ ఇండ్లలో లబ్ధిదారులతో కలిసి మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు సర్పంచ్ సీడం రాందాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సంబరాలను పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ ప్రసంగిస్తూ గ్రామంలోని పేదలకు 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ గృహాలను నిర్వహించుకునేందుకు ఇచ్చిన డబ్బులతో వారి కల నెరవేరిందని అన్నారు. దేవాపూర్ గ్రామస్తులంతా సర్పంచిగా నన్ను నిలబెట్టినందుకు గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూనే ఉంటారని తెలియపరిచారు. పేదవాడి సొంత ఇంటి కల నెరవేరినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి,బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి ఇందిరమ్మ గృహ లబ్ధిదారులు ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేస్తూ వారి కుటుంబం అందరి తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంపీ ఓ సబ్దర్ అలీ ,ఉప సర్పంచ్ గుండా అనసూయ , పంచాయతీ కార్యదర్శి కవిత , వార్డు సభ్యులు సతీష్ ,లలిత కమల ,ప్రజా ప్రతినిధులు తిరుపతి రెడ్డి, జనార్ధన్, రాజిరెడ్డి ,భరతని సతీష్, మెరుగు శంకర్ ,జంగు, కిష్టయ్య ,అరుణ్ ,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

నిజాయితీ చాటుకున్న ఆర్టీసీ కండక్టర్ బి. నరేష్

- ప్రయాణికురాలి పర్సు, రూ.10 వేల నగదు తిరిగి అప్పగింత



సత్తుపల్లి, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :ప్రయాణికురాలు బస్సులో మర్చిపోయిన పర్సును, అందులో ఉన్న రూ.10 వేల నగదును తిరిగి అప్పగించి సత్తుపల్లి ఆర్టీసీ డిపో కండక్టర్ బి. నరేష్ నిజాయితీని చాటుకున్నారు. ఆయన చేసిన ఈ మంచి పనిపై ప్రయాణికురాలు కృతజ్ఞతలు తెలుపగా, డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా అభినందించారు.సోమవారం ఉదయం వి.ఎం. బంజర నుంచి కల్లూరుకు 2229 నంబర్ బస్సులో ప్రయాణించిన కల్లూరు మండలం కొర్లగూడెం గ్రామానికి చెందిన గుంజి సత్యవతి, బస్సు దిగే సమయంలో తన వద్ద ఉన్న పర్సును మర్చిపోయి ఇంటికి వెళ్లిపోయారు. బస్సు కల్లూరు దాటిన అనంతరం టికెట్లు తనిఖీ చేసేందుకు వెనుకకు వెళ్లిన కండక్టర్ నరేష్‌కు సీటు కింద పర్సు కనిపించింది. దానిని పరిశీలించగా అందులో ఆధార్ కార్డు, రూ.10 వేల నగదు ఉండటాన్ని గుర్తించారు. ఆధార్ కార్డులోని వివరాలు, ఫోన్ నంబర్ ఆధారంగా ప్రయాణికురాలు సత్యవతిని సంప్రదించి సమాచారం అందించారు. అనంతరం ఖమ్మం నుంచి తిరుగు ప్రయాణంలో కల్లూరు బస్టాండ్ వద్ద కంట్రోలర్ ఆర్.వి. రావు సమక్షంలో రూ.10 వేల నగదుతో కూడిన పర్సును ఆమెకు అందజేశారు.తాను పోగొట్టుకున్న పర్సు, అందులోని నగదు తిరిగి లభిస్తాయని ఊహించలేదని సత్యవతి తెలిపారు. కండక్టర్ నరేష్ నిజాయితీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రయాణికురాలికి నగదును సురక్షితంగా తిరిగి అప్పగించిన కండక్టర్ నరేష్‌ను సత్తుపల్లి డిపో మేనేజర్ గురిజాల లక్ష్మీనారాయణ అభినందించారు. ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ పట్ల సత్యవతి ఆర్టీసీ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పీసీసీ అధికార ప్రతినిధిగా సిరాజ్ హుస్సేన్ నియామకం

- 20 ఏళ్ల పార్టీ సేవలకు గుర్తింపు

కరీంనగర్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): కరీంనగర్‌కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎస్‌కే సిరాజ్ హుస్సేన్‌ను టీపీసీసీ అధికార ప్రతినిధిగా నియమించారు. పీసీసీ మీడియా, ప్రచార విభాగం చైర్మన్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీకి గత 20 ఏళ్లుగా ఆయన అందించిన సేవలను గుర్తించి ఈ బాధ్యతలు అప్పగించారు.సిరాజ్ హుస్సేన్ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్‌లో చురుగ్గా పనిచేస్తున్నారు. జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యుడు తదితర బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం భూపాలపల్లి నియోజకవర్గ టీపీసీసీ సమన్వయకర్తగా కొనసాగుతున్నారు. భారత్ జోడో యాత్రతో పాటు పలు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేశారు. గుల్బర్గా లోక్‌సభ ఎన్నికల్లో ఏఐసీసీ మైనారిటీ విభాగం పరిశీలకుడిగా, పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ పరిశీలకుడిగా బాధ్యతలు నిర్వర్తించారు.రాజకీయాలతో పాటు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ చురుగ్గా పాల్గొన్నారు. పేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేయడంతో పాటు కరోనా సమయంలో నిత్యావసరాలు, మాస్కులు, శానిటైజర్లు పంపిణీ చేశారు. జర్నలిజం రంగంలోనూ ఆయనకు అనుభవం ఉంది.పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలుతన నియామకంపై సిరాజ్ హుస్సేన్ హర్షం వ్యక్తం చేశారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతను చిత్తశుద్ధితో నిర్వహిస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తానని తెలిపారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొడతానన్నారు. తన నియామకానికి సహకరించిన సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్టీ నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



కోడిపందేలపై పోలీసుల దాడి

- 8 మంది అరెస్ట్ 13 మోటార్ సైకిళ్లు, 3 కోడిపుంజులు, నగదు స్వాధీనం

వేంసూరు, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :వేంసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో కోడిపందేలు నిర్వహిస్తున్న వారిపై పోలీసులు దాడి చేసి ఎనిమిది మందిని అరెస్టు చేశారు. ఈ దాడిలో మూడు కోడిపుంజులు, రూ.3,100 పందెం నగదు, వివిధ కంపెనీలకు చెందిన 13 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను సీఐ సర్వయ్య వెల్లడించారు.వేంసూరు మండలం చౌడవరం గ్రామ తండా సమీపంలోని రహదారి పక్కన ఖాళీ ప్రదేశంలో కొంతమంది వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి కోడిపందేలు నిర్వహిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు వేంసూరు పోలీసుల బృందం దాడి నిర్వహించింది.కోడిపందేలు నిర్వహిస్తూ పందెం కాస్తున్న ఎనిమిది మందిని పోలీసులు పట్టుకున్నారు. పోలీసులను గమనించిన మరికొందరు తమ మోటార్ సైకిళ్లను అక్కడే వదిలిపెట్టి పరారయ్యారు. పోలీసులు అరెస్టు చేసిన వారిలో వేంసూరుకు చెందిన చిట్టిమాది సత్యంబాబు, షేక్ షాజిద్, చౌడవరానికి చెందిన సింగిశాల వెంకటేశ్వరరావు, మర్లపాడుకు చెందిన భీమిరెడ్డి వంశీ, దానె శంకర్, రేజర్లకు చెందిన దార్ల వెంకటేశ్వరరావు, చండ్రుపట్ల ఎన్టీఆర్ జిల్లా కు చెందిన మూకర శ్రీనివాసరావు, సత్తుపల్లి సింగరేణి క్వార్టర్స్‌కు చెందిన బాణం రాజుబాబు ఉన్నారు.అరెస్టు చేసిన ఎనిమిది మందిని, స్వాధీనం చేసుకున్న వస్తువులను వేంసూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. నిందితులపై చట్ట ప్రకారం తదుపరి చర్యలు చేపడుతున్నట్లు సీఐ పంజాల సర్వయ్య తెలిపారు.

అనాథ పిల్లలకు నిత్యావసర సరుకుల పంపిణీ



కరీంనగర్ జిల్లా, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ జిల్లా వెలిచలలోని ప్రశాంత్ భవన్ అనాథాశ్రమంలో దివంగత భూత్కూరి దుర్గమ్మదుర్గయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు భూత్కూరి మల్లయ్య, భూత్కూరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనాథ పిల్లలకు బియ్యం, పప్పులు, వంటనూనె, అరటిపండ్లు పంపిణీ చేశారు.తల్లిదండ్రుల జ్ఞాపకార్థం అనాథ పిల్లలకు నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. పెద్దల ఆశీస్సులు, చిన్నారుల చిరునవ్వుల మధ్య కార్యక్రమం ఆనందంగా సాగింది.ఈ కార్యక్రమంలో సంటి అంజయ్య, భూత్కూరి అంజయ్య, సముద్రాల శ్రీనివాస్ పాల్గొన్నారు. దివంగత దుర్గమ్మ, దుర్గయ్య ఆత్మలకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

బీసీల హక్కుల సాధనకు ఐక్య పోరాటం చేయాలి

రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి.. మున్నూరుకాపు ప్రముఖుల పిలుపు

ఈనెల 15న ఖమ్మంలో ఘనంగా కార్తీక వన సమారాధన.. విజయవంతం చేయాలని విస్తృత స్థాయి సమావేశంలో నిర్ణయం







ఖమ్మం, ప్రతినిధి నవంబర్ 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్): బీసీలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో న్యాయమైన వాటా దక్కాలంటే ఐకమత్యమే ప్రధాన ఆయుధమని, హక్కుల సాధనతో పాటు రాజ్యాధికార దిశగా బీసీలంతా సంఘటితంగా ఉద్యమించాలని మున్నూరుకాపు ప్రముఖులు పిలుపునిచ్చారు. జనాభాలో 60 శాతానికి పైగా ఉన్న బీసీలకు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో ఆశించిన స్థాయిలో ప్రాధాన్యత లభించకపోవడం విచారకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఖమ్మంలో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న కార్తీక వన సమారాధనను విజయవంతం చేసే లక్ష్యంతో సోమవారం వసతిగృహం ఆవరణలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సంఘం జిల్లా అధ్యక్షులు శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పలువురు సంఘం ప్రముఖులు, నాయకులు పాల్గొని బీసీల హక్కులు, రాజకీయ ప్రాధాన్యత, సామాజిక ఐక్యతపై తమ అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో మున్నూరుకాపులతో పాటు పలు బీసీ కులాల జనాభా తక్కువగా చూపించారనే ఆందోళన వ్యక్తం చేశారు. యాదవ, మున్నూరుకాపు, కుర్మ, పెరిక, పద్మశాలి, చాకలి, మంగలి తదితర బీసీ కులాలకు మంత్రివర్గంలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమన్నారు. నామినేటెడ్ పదవుల భర్తీలోనైనా బీసీ నాయకులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.బీసీలలో జనాభాపరంగా కీలక స్థానం కలిగిన మున్నూరుకాపు సామాజిక వర్గం మరింత ఐక్యతతో ముందుకు సాగాలని, సంఘటిత శక్తిని, ఆత్మగౌరవాన్ని చాటిచెప్పాలనే సంకల్పంతోనే కార్తీక వన సమారాధనకు శ్రీకారం చుట్టినట్లు నాయకులు తెలిపారు. కుల బాంధవుల మధ్య ఐక్యత, పరస్పర సహకారం, భవిష్యత్ తరాలకు సామాజిక చైతన్యం కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.ఈనెల 15వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఖమ్మం శివారులోని చెరుకూరి మామిడి తోటలో కార్తీక వన సమారాధన ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక సభతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వన భోజనాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లా నలుమూలల నుంచి మున్నూరుకాపు కుల బాంధవులు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, జిల్లా గౌరవాధ్యక్షులు కొత్త సీతారాములు, మాజీ అధ్యక్షులు, గౌరవ సలహాదారు పారా నాగేశ్వరరావు, గౌరవ సలహాదారులు పొదిల రవికుమార్, మెంతుల శ్రీశైలం, తోట రామారావు, ప్రధాన కార్యదర్శి పసుపులేటి దేవేందర్, కోశాధికారి మడూరి పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షులు గీతా వెంకన్న, ఆకుతోట రాజశేఖర్, మాటేటి నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, కార్యదర్శి కుమ్మరకుంట్ల వెంకటనారాయణ, ఆర్గనైజర్ యాసా రామారావు, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు తోట రమేష్, పట్టణ శాఖ అధ్యక్షులు పారా ఉదయ్ కుమార్, మహిళా విభాగం పట్టణ శాఖ అధ్యక్షురాలు కొలనుపాక రమాదేవి పాల్గొన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు పుస్తకాల విరాళం





- ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంథాలయానికి అకాడమిక్, పోటీ పరీక్షల పుస్తకాల అందజేత

పరకాల, నవంబర్ 09 (పీసిడబ్ల్యూ న్యూస్): విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పరకాల పట్టణానికి చెందిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పరకాల గ్రంథాలయానికి అకాడమిక్, కాంపిటీటివ్ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు పుస్తకాలను సద్వినియోగం చేసుకొని రానున్న సెమిస్టర్ పరీక్షలతో పాటు వివిధ పోటీ పరీక్షల్లో విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ పుస్తకాలు ప్రస్తుత విద్యార్థులకే కాకుండా భవిష్యత్ తరాలకు కూడా ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ మల్లయ్య మాట్లాడుతూ.. విద్యాదానం అన్నింటికంటే గొప్పదని, కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి సహకారం అందించిన తమ్మిశెట్టి వెంకటేశ్వర్లును ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ప్రిన్సిపాల్ సమక్షంలో గ్రంథపాలకుడు డాక్టర్ జి. రాజేశ్వర్ కుమార్‌కు పుస్తకాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం వెంకటేశ్వర్లును ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ అలిశాల అశోక్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జి. రామకృష్ణ, డాక్టర్ బి. విజయపాల్ రెడ్డి, డాక్టర్ టి. కల్పన, డాక్టర్ టి. భీమ్ రావు, డాక్టర్ కె. జగదీష్ బాబు, ఆర్. ఈశ్వరయ్య, ఎస్. రాజశ్రీ, డాక్టర్ డి. సంజయ్ కుమార్, అలేఖ్య, సతీష్, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం భరోసా!

● హర్యాతండాలో నూతన గృహ ప్రవేశాలతో లబ్ధిదారుల కుటుంబాల్లో వెల్లివిరిసిన ఆనందం



రఘునాథపాలెం, నవంబర్ 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్): ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేరాలన్న లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోంది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబాలకు ఈ పథకం కొండంత భరోసాగా నిలుస్తోంది. రఘునాథపాలెం మండలం హర్యాతండా గ్రామానికి చెందిన భూక్యా రమేష్, లక్ష్మి దంపతుల కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కల సాకారం కావడంతో వారి కుటుంబంలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. నూతన గృహంలో గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంతింటి కలను సాకారం చేయడంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. సొంత ఇల్లు కేవలం నివాసం మాత్రమే కాదని, అది ఒక కుటుంబానికి ఆత్మగౌరవం, భద్రత, భవిష్యత్తుపై నమ్మకాన్ని కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు శ్రీను నాయక్, మాజీ మండల అధ్యక్షులు దిప్లా నాయక్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బోడెపూడి రాజా, జీపీ సెక్రటరీ బోడా రాము, వార్డు సభ్యులు చందర్, శివలాల్, సౌందర్య, శాంత, కృష్ణ, గ్రామ అధ్యక్షులు మోహన్, ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్, ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు, మంగిని, మంగీలాల్, మోహన్ చందర్ తదితరులు పాల్గొన్నారు.నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేస్తూ వారి జీవితాల్లో సంతోషాన్ని నింపుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సంక్షేమానికి బలమైన భరోసాగా నిలుస్తోందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

గద్దర్ పాటకు నిలువెత్తు రూపం.. జమ్మికుంటలో విగ్రహ ప్రతిష్ఠాపనకు శ్రీకారం!


ప్రజా యుద్ధనౌక ఆశయాలు భావితరాలకు స్ఫూర్తి కావాలి.. ఐక్యంగా ముందుకు సాగుదాం సన్నాహక సమావేశంలో వక్తల పిలుపు



జమ్మికుంట,నవంబర్ 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్): ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ ఆశయాలను భావితరాలకు అందించాలనే సంకల్పంతో జమ్మికుంటలో ఆయన విగ్రహ ప్రతిష్ఠాపనకు సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళా మండలి ఆధ్వర్యంలో ఆదివారం జమ్మికుంటలోని సహచర పిల్లల హాస్పిటల్ రెండో అంతస్తులో సన్నాహక సమావేశం నిర్వహించారు.ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు రామంచ భరత్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన పలు కీలక అంశాలపై చర్చించారు. విగ్రహ స్థాపనకు అనువైన స్థలం ఎంపిక, అవసరమైన ఏర్పాట్లు, తదుపరి కార్యాచరణపై అభిప్రాయాలు పంచుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్యులు మాట్లాడుతూ.. గద్దర్ కేవలం ప్రజా గాయకుడే కాకుండా అణగారిన వర్గాల గొంతుకగా, సామాజిక చైతన్యానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. తన ఆటపాటలతో ప్రజల్లో చైతన్యం నింపుతూ, పేదలు, కార్మికులు, బడుగు బలహీన వర్గాల సమస్యలను సమాజం దృష్టికి తీసుకెళ్లారని గుర్తుచేశారు. ప్రజల హక్కుల కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గద్దర్ సేవలను, ఆయన పోరాట స్ఫూర్తిని భావితరాలకు పరిచయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.జమ్మికుంటలో గద్దర్ విగ్రహ ప్రతిష్ఠాపన చేపట్టడం ద్వారా ఆయన ఆశయాలు, ప్రజా పోరాట స్ఫూర్తిని చిరస్థాయిగా నిలిపే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజా సంఘాలు, కళాకారులు, సాహిత్య అభిమానులు, ప్రజాస్వామిక వాదులు, గద్దర్ అభిమానులు పార్టీలకతీతంగా ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ తిరుపతయ్య, తెలంగాణ వర్కర్స్ హమాలి యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు గుంటి సామ్రాజ్యం, బీఎస్పీ హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు అంబాల ప్రభాకర్ (ప్రభు), డీటీఎఫ్ నాయకులు ఆవాల నరహరి, వేణు, బీసీ సంఘం నాయకులు దెబ్బట రవీందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వాసాల రామస్వామి, టీఆర్ఎస్ నాయకురాలు ఆకినపల్లి శిరీష ప్రవీణ్, వల్లభాపూర్ సర్పంచ్ అందె కుమార్, ద్రావిడ సాహిత్య సాంస్కృతిక కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మారముల్ల ఆనందం, కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ గొల్లపల్లి శ్రీకాంత్, చల్లూరు మాజీ ఎంపీటీసీ, ప్రముఖ కళాకారుడు తాండ్ర శంకర్, ప్రముఖ గాయకులు మిట్టపల్లి బాలు, మంద జగన్, దాసరపు సమ్మయ్య, దాసరపు రాజు, కాశి, శివకుమార్, సంపత్ కుమార్, పల్లవి స్టూడియో అధినేత మారముల్ల ప్రభు, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి అజయ్, జర్నలిస్టులు కుమార్ యాదవ్, మహమ్మద్ నజీరుద్దీన్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

ఆర్.జె.సి. కృష్ణకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు..

- ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్ష



ఖమ్మం ప్రతినిధి నవంబర్ 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్):బీఆర్ఎస్ పార్టీ నాయకులు, 3వ టౌన్ ఇంచార్జ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్‌బీఐటీ విద్యాసంస్థల అధినేత ఆర్.జె.సి. కృష్ణ జన్మదినాన్ని పురస్కరించుకుని పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు ఆయనకు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు ఆధ్వర్యంలో నాయకులు, మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు కృష్ణను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ విద్యారంగంలో ఎస్‌బీఐటీ విద్యాసంస్థల ద్వారా ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తూ, రాజకీయంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న ఆర్.జె.సి. కృష్ణ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ ప్రజలకు, సమాజానికి మరిన్ని సేవలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో 48వ డివిజన్ మాజీ కార్పొరేటర్ తోట రామారావు, డివిజన్ మున్నూరుకాపు సంఘ యువజన అధ్యక్షుడు తోట రమేష్, డివిజన్ మాజీ అధ్యక్షుడు చేతి కృష్ణ, డివిజన్ బాధ్యులు కిషన్ నాయక్, మున్నూరుకాపు సంఘ సభ్యులు రాకం శ్యామ్, శాభాసు రమణ, నిమ్మల నవీన్, ఆకుల సత్యం తదితరులు పాల్గొని ఆర్.జె.సి. కృష్ణకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆపదలో పెద్దశేషయ్య కుటుంబానికి అండగా సీతారాములు

- రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేత.. మానవత్వాన్ని చాటుకున్న హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి



కల్లూరు, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని నిరూపిస్తూ హమాలీ సంఘం ప్రధాన కార్యదర్శి నల్లగట్ల సీతారాములు తన ఉదారతను చాటుకున్నారు. కల్లూరు పట్టణానికి చెందిన మాతిపోగు పెద్దశేషయ్య (పెద్దబ్బాయి) మృతి చెందడంతో తీవ్ర విషాదంలో ఉన్న ఆయన కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేసి భరోసా కల్పించారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ద్వారా సమాజంలో మానవీయ విలువలు, పరస్పర సహకారం ఎంత ముఖ్యమో చాటిచెప్పారు.మాతిపోగు పెద్దశేషయ్య మృతి వార్తతో తీవ్రంగా చలించిన నల్లగట్ల సీతారాములు, బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దశేషయ్య సతీమణి సంతోషం, వారి కుమారులు శ్రీను, వెంకటేశ్వర్లు సమక్షంలో రూ.10 వేలు నగదు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, కష్టకాలంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం పెద్దశేషయ్యతో తనకున్న ఆత్మీయ అనుబంధాన్ని, గతంలో కలిసి గడిపిన మధుర జ్ఞాపకాలను నల్లగట్ల సీతారాములు గుర్తుచేసుకున్నారు. ఆయన పార్థివదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పెద్దశేషయ్య మృతి తనకు తీరని లోటు అని, ఆయనతో ఉన్న అనుబంధం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. కేవలం ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, దుఃఖంలో ఉన్న కుటుంబానికి మానసిక ధైర్యాన్ని అందించడం సీతారాములు సేవాభావానికి నిదర్శనంగా నిలిచింది. సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు తోచిన విధంగా ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని ఆయన చాటిచెప్పారు. సంపాదనలో కొంత భాగాన్ని అవసరమైన వారికి అందించడం ద్వారా వారి జీవితాల్లో ఆశాకిరణాన్ని నింపవచ్చనే సందేశాన్ని ఈ సేవా కార్యక్రమం అందించింది.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు (నెంబర్ వెంకట్) మున్సిపల్ కౌన్సిలర్ ఖమ్మంపాటి రాధా వీరస్వామి, కె.వి., మోదుగు రమేష్, మాతిపోగు ఆనంద్, మాతిపోగు రాము, మాతిపోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.ఆపదలో ఆపన్నహస్తం అందించి, దుఃఖంలో ఉన్న కుటుంబానికి ధైర్యాన్ని కల్పించిన నల్లగట్ల సీతారాములు మానవీయ దృక్పథం పలువురి ప్రశంసలు అందుకుంది.

వలస తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి

● ముంబై, సూరత్, భివండి, నవీముంబై ఉద్యమకారుల విజ్ఞప్తి

● ఈ నెల 13న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సమావేశం



జవహర్ నగర్,నవంబర్ 9 (పి.సి.డబ్ల్యూ న్యూస్):తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన వలస తెలంగాణ ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ముంబై తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంటీజేఏసీ) ప్రతినిధులు కోరారు. ఆదివారం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాముని కలిసి తమ సమస్యలపై వినతిపత్రం అందజేశారు.ముంబై, భివండి, నవీముంబై, సూరత్ ప్రాంతాల్లో నివసిస్తున్న తెలంగాణ కార్మికులు ఉపాధి, నివాసం, విద్య, వైద్యం, ఆరోగ్య భద్రత, పెన్షన్ల వంటి సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వలస కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ విధానం రూపొందించి, అర్హులైన ఉద్యమకారులకు గుర్తింపు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాల్లోని తెలంగాణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేయాలని కోరారు.వారి విజ్ఞప్తిపై ప్రొఫెసర్ కోదండరాము సానుకూలంగా స్పందించి, సమస్యలను కేకే కమిటీ దృష్టికి తీసుకెళ్లేందుకు సహకరిస్తామని తెలిపినట్లు ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ నెల 13న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వలస తెలంగాణ ఉద్యమకారులు, సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశానికి ముంబై, సూరత్, భివండి, నవీముంబై తదితర ప్రాంతాల ప్రతినిధులు హాజరుకావాలని ఎంటీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు.

మహిళా సమాఖ్య భవనం, వ్యవసాయ గోదాం ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్







వేములవాడ, నవంబర్ 09(పిసిడబ్ల్యూ న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మహిళా సమాఖ్య సంఘం భవనాన్ని, మారుపాక గ్రామంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ గోదాంను రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించి, మహిళా సంఘాల బలోపేతానికి, రైతులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. మహిళా సమాఖ్య భవనం మహిళా సంఘాల కార్యకలాపాలకు ఉపయోగపడనుండగా, వ్యవసాయ గోదాం రైతులకు పంటల నిల్వలో ఎంతగానో తోడ్పడనుంది.

చెరువులో దూకి యువకుడు ఆత్మహత్య



సత్తుపల్లి, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) :సత్తుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని రామనగరం గ్రామ శివారులో ఉన్న బెతుపల్లి చెరువులోని కలంగి ప్రాంతంలో కడెం మనోజ్ అనే యువకుని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, దమ్మపేట మండలం, సీతారాంపురం గ్రామానికి చెందిన కడెం సురేష్ కుమారుడు కడెం మనోజ్ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గత కొంతకాలంగా తనకు ట్రాక్టర్ కొనివ్వాలని తండ్రిని కోరుతున్నాడు. అయితే ప్రస్తుతం ఆర్థిక పరిస్థితుల కారణంగా ట్రాక్టర్ కొనివ్వలేకపోయిన తండ్రి, వచ్చే సంవత్సరం కొనిస్తానని కుమారుడికి చెప్పాడు. ఈ క్రమంలో 6 నవంబర్ 2026వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో మనోజ్ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లు, స్నేహితుల వద్ద, పరిసర ప్రాంతాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లభించలేదు. ఈ విషయమై అతని తండ్రి దమ్మపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కింద మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం సుమారు 9 గంటలకు వుకే శివ అనే వ్యక్తి ఫోన్ చేసి, మనోజ్ మృతదేహం బెతుపల్లి చెరువులో ఉన్నట్లు సమాచారం ఇవ్వడంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని గుర్తించారు. ట్రాక్టర్ కొనివ్వలేదనే మనస్తాపంతో మనోజ్ జీవితంపై విరక్తి చెంది బెతుపల్లి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని ఫిర్యాదుదారు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తన కుమారుడి మృతిపై తమకు గానీ, తమ కుటుంబ సభ్యులకు గానీ ఎలాంటి అనుమానాలు లేవని మృతుడి తండ్రి పోలీసులకు తెలిపారు. ఈ ఘటనపై కడెం సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సత్తుపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినైది అని సత్తుపల్లి సిఐ తుమ్మలపల్లి శ్రీహరి తెలియచేశారు.

దర్గా మురుగునీటి సమస్య పరిష్కారానికి కృషి


- జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా: మహమ్మద్ తాజుద్దీన్





కరీంనగర్, నవంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్): షేక్ మొయినుద్దీన్ దర్గాలో నెలకొన్న మురుగునీటి సమస్యపై జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ తాజుద్దీన్ నేతృత్వంలోని నాయకుల బృందం ఆరా తీసింది. సర్పంచ్ అంజన, ఉపసర్పంచ్ కుమార్‌తో మాట్లాడి సమస్య వివరాలు తెలుసుకున్నారు. సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తాజుద్దీన్ తెలిపారు. దర్గాకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మైనారిటీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి: అధికారులకు అదనపు కలెక్టర్లు ఆదేశం



ములుగు, నవంబర్ 09 (పీసీడబ్ల్యూ న్యూస్): ప్రజావాణిలో అందిన వినతులను నిబంధనల ప్రకారం పరిశీలించి, పరిష్కార చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్లు సి.హెచ్. మహేందర్ జి, ఎం. సంపత్ రావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి మొత్తం 19 అర్జీలు స్వీకరించారు. వీటిలో భూ సమస్యలపై 10, ఇందిరమ్మ ఇళ్లపై 2, పింఛన్లపై 2, ఉద్యోగానికి సంబంధించి ఒకటి, ఇతర సమస్యలపై 4 అర్జీలు వచ్చాయి. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు.

ఎన్ఎల్ఎం పథకం అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలి

- 40 ప్రాజెక్టుల్లో నిధుల దుర్వినియోగంపై కలెక్టర్‌కు ఏఐఎఫ్‌బీ ఫిర్యాదు

కరీంనగర్, నవంబర్ 9 (పీసీడబ్ల్యూ న్యూస్): జిల్లాలో నేషనల్ లైవ్‌స్టాక్ మిషన్ (ఎన్ఎల్ఎం) పథకం అమలులో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరపాలని ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ (ఏఐఎఫ్‌బీ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి శేఖర్, కమిటీ సభ్యుడు బద్రి సోమవారం ప్రజావాణిలో కలెక్టర్‌కు



ఫిర్యాదు చేశారు.జిల్లాలో సుమారు 40 ప్రాజెక్టులకు కేటాయించిన ప్రభుత్వ సబ్సిడీ, బ్యాంకు రుణాల వినియోగంలో అవకతవకలు జరిగినట్లు అనుమానాలు ఉన్నాయని శేఖర్ తెలిపారు. నిర్మాణాలు చేపట్టకుండానే షెడ్లు ఉన్నట్లు చూపించడం, పాత షెడ్లను కొత్తవిగా పేర్కొనడం, పశువులు, కోళ్లు లేకున్నా ఉన్నట్లు తప్పుడు నివేదికలు సమర్పించారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు.పశుసంవర్ధక శాఖ, బ్యాంకు అధికారుల పాత్రపై విచారణ జరిపి, ప్రాజెక్టుల క్షేత్రస్థాయి తనిఖీలు, నిధుల వినియోగంపై ఆడిట్ నిర్వహించాలని కోరారు. అక్రమాలు నిర్ధారణ అయితే నిధులను రికవరీ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బండారి శేఖర్ డిమాండ్ చేశారు.

రైతన్న కన్నీటికి పరిష్కారం దిశగా ఐక్య పోరాటం!

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్
- రైతుల హక్కుల సాధనే లక్ష్యంగా ఏఐకేఎస్ జాతీయ మహాసభలు
- నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండలో జాతీయ మహాసభలు..
- 15న భారీ రైతు బహిరంగసభ



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) : దేశానికి అన్నం పెట్టే అన్నదాతల కష్టాలు తీరాలంటే వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా ఐక్య ఉద్యమాలు సాగాలని అఖిల భారత రైతు సంఘం (ఏఐకేఎస్) నాయకులు పిలుపునిచ్చారు. రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయ కార్మికుల సంక్షేమం, రైతు కూలీల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించనున్న జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్ కోరారు. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నల్లగొండలో నిర్వహించనున్న ఏఐకేఎస్ జాతీయ మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను సోమవారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న పోతినేని సుదర్శన్, రైతు సంఘం రాష్ట్ర నాయకులు నున్నా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ... దేశవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించక, పెట్టుబడి భారంతో అప్పుల ఊబిలో కూరుకుపోతున్న అన్నదాతలకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, రైతు కుటుంబాల్లో వెలుగులు నిండినప్పుడే గ్రామీణ భారతం సుభిక్షంగా ఉంటుందని పేర్కొన్నారు.రైతుల హక్కుల సాధన, వ్యవసాయ రంగ పరిరక్షణ, వ్యవసాయ కార్మికులకు మెరుగైన జీవన పరిస్థితులు, రైతు కూలీల సంక్షేమం వంటి కీలక అంశాలపై జాతీయ మహాసభల్లో విస్తృతంగా చర్చించి భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. రైతు కష్టానికి తగిన ప్రతిఫలం, వ్యవసాయానికి ప్రభుత్వ అండ, కూలీలకు గౌరవప్రదమైన జీవన భద్రత కల్పించేందుకు సంఘటిత పోరాటం అవసరమని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో నవంబర్ 15న నిర్వహించనున్న రైతు బహిరంగ సభకు రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జాతీయ మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు యం. సుబ్బారావు, కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మ విష్ణువర్ధన్, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్.కె. మీరా, ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పడగల నాగేశ్వరరావు, నామా లక్ష్మీనారాయణ, రెడపంగి ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మధు, వెంకయ్య పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంట్లో దీపావళి వేడుకలు

- సొంతింటి కల సాకారంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు
- ఇందిరమ్మ గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి, ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం.డి ఖాదర్ బాబా



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్) : పేదవాడి జీవితంలో సొంతిల్లు అనేది కేవలం నాలుగు గోడల నిర్మాణం కాదు.. అది భద్రతకు భరోసా, కుటుంబానికి ఆత్మగౌరవం, పిల్లల భవిష్యత్తుకు పునాది. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల కలలను సాకారం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం వారి జీవితాల్లో కొత్త ఆశలను చిగురింపజేస్తోంది. దీపావళి పండుగ వేళ నూతన గృహాల్లో అడుగుపెడుతున్న లబ్ధిదారుల కుటుంబాల ఆనందం రెట్టింపవుతూ, వారి ఇళ్లలో పండుగ వెలుగులు విరజిమ్ముతున్నాయి.ఖమ్మం నగరంలోని 48వ డివిజన్ దానవాయిగూడెం పార్క్ సమీపంలో సోమవారం ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలను పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఖమ్మం అర్బన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగళ్ల దీపక్ చౌదరి, ఖమ్మం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎం.డి. ఖాదర్ బాబా ముఖ్య అతిథులుగా హాజరై గృహప్రవేశ కార్యక్రమాలను ప్రారంభించారు. 48వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు అల్లె సాయికిరణ్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా సాగాయి.ఈ సందర్భంగా నాగళ్ల దీపక్ చౌదరి, ఎం.డి. ఖాదర్ బాబా మాట్లాడుతూ.. పేద ప్రజలకు కనీస అవసరమైన నివాస గృహాన్ని అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో స్థానిక జిల్లా మంత్రుల పటిష్టమైన ప్రణాళికలు, ప్రత్యేక చొరవతో అర్హులైన నిరుపేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కృషి



చిరునవ్వులు వెల్లివిరియడమే ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అసలైన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ఈ దీపావళి ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షిస్తూ ఖమ్మం జిల్లా ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నగర నాయకులు బాణాల లక్ష్మణ్, ఖమ్మం కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బోజడ్ల సత్యనారాయణ, డివిజన్ నాయకులు కోయ బాలాజీ, వార శివ, సారంగపాణి, బుడిగ వెంకన్న, రాహుల్, రామకృష్ణ, సతీష్, దాసు, వంశీ, హరీష్, జహీర్, ఉపేందర్, కిషోర్, అరుణ్, వెంకటేష్, సైదులుతో పాటు 48వ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

మసీదు వీధిలో రోడ్డు కష్టాలకు స్వస్తి...
50 లక్షలతో నూతన రహదారి నిర్మాణం

అశోక్ నగర్ కార్పొరేటర్ ఉమా రాణి వెంకటరమణకు మసీదు కమిటీ, కాలనీవాసుల ఘన సన్మానం



కరీంనగర్, నవంబర్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్): కరీంనగర్ నగర పాలక సంస్థ 54 డివిజన్ అభివృద్ధిలో భాగంగా మసీదు వీధిలో (ఎస్.ఆర్.డి.జి. స్కూల్ నుండి ఓల్డ్ బైపాస్) రూ. 50 లక్షల వ్యయంతో నూతన రహదారి నిర్మాణాన్ని పూర్తి చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ,నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు సహకారంతో, డివిజన్ అభివృద్ధి ఫండ్ నుండి రోడ్డు నిర్మాణం కోసం నిధులను కేటాయించి పనులను వేగవంతంగా పూర్తి చేశారు.గత కొన్ని రోజులుగా ఈ ప్రాంత ప్రజలు మసీదు వీధిలో రోడ్డు అధ్వాన్నంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఈ ప్రాంతంలోని స్థానిక ప్రజల కష్టాలను దృష్టిలో ఉంచుకుని, ప్రాధాన్యతా క్రమంలో మొదటి విడతగానే ఈ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు.

దశాబ్దాల నాటి సమస్య తీరడంతో ఆ ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలోని ప్రముఖులు మసీదు కమిటీ సభ్యులు కాలనీవాసులు స్థానిక కార్పొరేటర్ ఉమా వెంకటరమణ లను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కార్పొరేటర్ గొట్టేముక్కుల ఉమా రాణి వెంకటరమణ మాట్లాడుతూ డివిజన్ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి కార్యక్రమాల కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు., ఎన్నికల వరకే రాజకీయాలకు పరిమితం కావాలని , డివిజన్ అభివృద్ధి కోసం అందరూ కలిసి వచ్చినప్పుడే సమస్యలు త్వరితగతిన పరిష్కారమవుతాయని , డివిజన్ సమగ్రాభివృద్ధి జరుగుతుందని కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమా రాణి వెంకటరమణ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

దివంగత వార్డు మెంబర్ మునిగంటి వేణు కుటుంబానికి
ఆర్థిక సాయం అందించిన చిన్ననాటి మిత్రులు



గద్దపాక, నవంబర్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్): గద్దపాక గ్రామపంచాయతీ పరిధిలోని 7వ వార్డు మెంబర్ మునిగంటి వేణు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. ఈ దుఃఖ సమయంలో ఆ కుటుంబాన్ని ఆదుకునేందుకు ఆయన చిన్ననాటి మిత్రులు ముందుకు వచ్చారు. 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు వేణుతో కలిసి చదువుకున్న సహచర మిత్రులందరూ కలిసి రూ. 51,000/- ఆర్థిక సహాయాన్ని సేకరించి వేణు కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సంక్షష్ట సమయంలో తమ కుటుంబాన్ని ఆప్యాయంగా పరామర్శించి, ఆర్థికంగా అండగా నిలిచిన చిన్ననాటి మిత్రులందరికీ మునిగంటి వేణు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. కష్టకాలంలో స్నేహధర్మాన్ని చాటుకున్న మిత్రుల బృందాన్ని గ్రామస్థులు అభినందిస్తున్నారు.

మహబూబాబాద్ బస్సుకు పొంచి ఉన్న ప్రమాదం

- రహదారిలో భారీ గుంటను పూడ్చండి బస్సులో ప్రయాణికులను కాపాడండి.

- గుర్తుర్‌లో వాహనదారులకు పొంచి ఉన్న ప్రమాదం.

- గ్రామ సర్పంచ్, కార్యదర్శి లను గుంతను పూడ్చాలని వేడుకుంటున్నావ్ వాహనదారులు.

రహదారిలో ఏర్పడిన భారీ గుంత అందులో కంటాయపాలెం వైపు వెళ్లే మూలమలుపు కొత్త వ్యక్తులు వస్తే ప్రమాదానికి గురి కావాల్సిందే.







తొర్రూరు ప్రతినిధి, నవంబర్ 09 (పిసిడబ్ల్యూ న్యూస్): మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని గుర్తుర్ గ్రామం బస్టాండ్ ప్రాంతంలో తొర్రూర్ నుండి గుర్తుర్ ద్వారా కంటాయపాలెం వెళ్లే రోడ్డు మూలమలుపు వద్ద ఏర్పడిన భారీ గుంటను గ్రామ కార్యదర్శి సర్పంచులు వెంటనే రాళ్లు వేసి మొరంతో సదను చేయాలని వాహనదారులు వేసుకుంటున్నారు. ఈ రహదారిలో ఈ గుంట ఏర్పడడానికి ప్రధాన కారణం అటుగా వెళ్లే భారీ వాహనాలు గ్రానైట్ లారీలు వాటి వలనగుంతలు ఏర్పడుతున్నాయని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ నుండి నెల్లికుదురు, మడిపల్లె, గుర్తూరు, గట్టికల్లు, పెరికేడు, రాయపర్తి, పాలకుర్తి, జనగాం ద్వారా ఎయిమ్స్ ఆస్పత్రి కి వెళ్లే ప్రయాణికుల కొరకు ప్రతినిత్యం మహబూబాబాద్ లో 4:30 కి బయలుదేరి ఉదయం 5.30 గంటలకు గుర్తుకు చేరుకుంటుంది. తెల్లవారుజామున కురిచే మంచుకు గుంత కనబడకపోవడంతో బస్సు గుంతలో పడి కింద భాగం బస్సు పూర్తిగా దెబ్బతింటుందని డ్రైవర్ పేర్కొనటమే కాకుండా ప్రయాణికులు సీట్ల నుండి కిందపడే అవకాశాలు ఉన్నాయని ఇదే కాకుండా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురై ఆసుపత్రి పాలవుతున్నారని వెంటనే గ్రామ సర్పంచ్ కార్యదర్శులు జెసిబి సహాయంతో ఆ ప్రాంతాన్ని మరమ్మత్తులు నిర్వహించి రహదారి గుంటను పూడ్చే విధంగా చూడాలని గ్రామస్తులతోపాటు వాహనదారులు వేడుకుంటున్నారు. గతంలో ఈ గుంతలో పడి కొంతమంది గాయాలైనట్లు ఆ ప్రాంత వాసులు గుర్తు చేస్తున్నారు.

దేశరాజ్ పల్లి,కన్నూర్, కమలాపూర్‌లో
"మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి పండుగ"





కమలాపూర్ నవంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని దేశరాజ్ పల్లి, కన్నూర్,కమలాపూర్ లో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "మా ఇందిరమ్మ ఇంటిలో దీపావళి పండుగ" దీపావళి పండుగ రోజున ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలో కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లకు ఆర్థిక సహాయం అందించి,వారికి భరోసానిచ్చి,వారిని సంతోషంగా ఉంచడం కోసం దీపావళి రోజున "మా ఇందిరమ్మ ఇంటి దీపావళి పండగ" కార్యక్రమం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించనైనది.ప్రతి లబ్ధిదారుని ఇందిరమ్మ ఇంటి వద్ద దీపాలు వెలిగించి పండుగ జరుపుకున్నారు.కమలాపూర్ మండల వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. మాకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చి ఆదుకున్నందుకు ఇందిరమ్మ లబ్ధిదారులు పట్టలేని ఆనందంతో సంతోషంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గుండె బాబు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి, హౌసింగ్ ఏఈ నరేష్,కమలాపూర్ ఉపసర్పంచ్ పుల్ల శ్రీనివాస్,దేశరాజ్ పల్లి సర్పంచ్ మిట్టపల్లి మహేశ్వరి కుమార్,కన్నూర్ సర్పంచ్ పుల్లూరు శోభ శ్రీనివాస్ రావ్,ఉప సర్పంచ్ ఇనుగాల రాజు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్,డాక్టర్ మౌటం కుమారస్వామి,మాజీ ఎంపీపీ మాట్ల రమేష్ ,పోడేటి బిక్షపతి, కన్నూర్ వార్డ్ మెంబర్స్ పెండ్యాల జ్యోతి, కసిర బోయిన శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పెరుమాండ్ల పరుశరాములు,మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ ,జనగాని శివకృష్ణ,కెత్తే విజేందర్,ఆకిన పెళ్లి బిక్షపతి, కిన్నెర కృష్ణమూర్తి,కెత్తే రవి,పుల్ల ఐలయ్య,ఇస్తారి,పల్లె సమ్మిరెడ్డి, గంధసిరి అనిల్,మూడు గ్రామాల ఇదిరమ్మ కమిటీ సభ్యులు,ఇందిరమ్మ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మాదిగ విద్యార్థులు ఎస్సీ వర్గీకరణను ఫలాలను వినియోగించుకోవాలి

- ఎంఆర్ పిఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా గోవిందు నరేష్ మాదిగ



కమలాపూర్ నవంబర్ 9(పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో అంకిళ్ల రాజు మాదిగ అధ్యక్షతన మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ సదస్సు జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎం ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు గోవింద్ నరేష్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ మాదిగ విద్యార్థులు ఎం ఆర్ పి ఎస్ సాధించి పెట్టిన వర్గీకరణ ఫలాలను సంపూర్ణంగా వినియోగించుకొని విజ్ఞానం, వివేకం,వికాసంలో శక్తివంతంగా ముందుకు సాగాలని ఎం ఆర్ పి ఎస్ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా.గోవిందు నరేష్ మాదిగ అన్నారు.రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు కావడం వల్ల 9 శాతం రిజర్వేషన్లు మాదిగలకు అందుతున్నాయని అన్నారు. జనాభా ప్రాతిపదికన మాదిగలకు ఇవ్వవలసిన రిజర్వేషన్లను పెంచాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.విద్య, ఉద్యోగ రంగాల్లో అమలవుతున్న వర్గీకరణ చట్టం వల్ల 9% రిజర్వేషన్లతో మాదిగలు అభివృద్ధి బాట పట్టారని అన్నారు.వర్గీకరణను సాధించిన మంద కృష్ణ మాదిగను నేటితరం విద్యార్థులు మరచిపోవద్దని అన్నారు.నేటి విద్యార్థులు వ్యక్తిగతంగా తమ జీవిత లక్ష్యాలను సాధించుకుంటూనే సామాజిక బాధ్యతగా జాతి అభివృద్ధి కోసం నిలబడాలని అన్నారు. తెలంగాణ సామాజిక ఆర్థిక సర్వే నివేదికలో మాదిగల్లోఅక్షరాస్యత రేటు తక్కువగా ఉన్నదని వెల్లడి అయిందని,కావున మాదిగల్లో అక్షరాస్యత పెంచడం కోసం ప్రతి మాదిగ విద్యార్థి బాధ్యతతో వ్యవహరించాలని అన్నారు. మాదిగ విద్యార్థుల సంక్షేమం కోసం మరెవరు రారని ఎం స్ ఎఫ్ మాత్రమే సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందని అన్నారు.ఈ సమావేశం లో ఎంఎస్ఎఫ్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.కమలాపూర్ మండల కమిటీ అధ్యక్షులు గా ఓస్కుల చరణ్ మాదిగ,అధికార ప్రతినిధిగా అంకిల్ల శివాజీ మాదిగ,ప్రధాన కార్యదర్శిగా శనగరపు అశ్వద్ధామన్ మాదిగఉపాధ్యక్షులుగా గోల్కొండ రతన్ తేజ మాదిగ,శనిగరపు రాజు మాదిగ,కార్యదర్శిలుగా చిలువేరు సిద్దు మాదిగ, గోల్కొండ వంశీ మాదిగ,సహాయ కార్యదర్శులుగా పోడేటి గణేష్ మాదిగ,శనిగరపు రాజేష్ మాదిగ, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎఫ్ వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ బొచ్చు తిరుపతి మాదిగ, హనుమకొండ జిల్లా ఇంచార్జ్ కుమ్మరి శ్రీనాథ్ మాదిగ,ఎం ఆర్ పి ఎస్ మండల ఇంచార్జ్ శనిగరపు రవీందర్ మాదిగ, మండల అధ్యక్షులు గోల్కొండ శ్రీకాంత్ మాదిగ,ఎం ఎస్ పి జిల్లా నాయకులు సిలువేరు సంపత్ మాదిగ,మండల అధ్యక్షులు శనిగరపు చేరాలు మాదిగ,ఉపాధ్యక్షులు ఇసంపల్లి రమేష్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ మండల అధికార ప్రతినిధి పుల్ల రవితేజ మాదిగ, ఎం ఎస్ పి మండల ఉపాధ్యక్షులు కుమ్మరి ఏలియా మాదిగ,గోల్కొండ నాగరాజు మాదిగ, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
57వ జన్మదిన వేడుకలు







కమలాపూర్ నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలో కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.కమలాపూర్ బస్టాండ్ ప్రధాన కూడలిలో కేక్ కట్ చేసి టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. అనంతరం వృద్ధులకు పేదలకు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కమలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాసాల శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి మాట్లాడుతూ మన ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జడ్పిటిసి నుండి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగిన మహోన్నత వ్యక్తి అని అన్నారు.తెలంగాణ ఇచ్చిన పార్టీని కష్టకాలంలో ముందుండి నడిపించిన గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. రాష్ట్రంలో దొరల పాలనను ఎదిరించి నిలబడి గద్దధించిన మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు.తెలంగాణ సంక్షేమం కోసం అనేక రకాల పథకాలు తీసుకొచ్చి పేదల పాలిట ఆశాజ్యోతి గా నిలు స్తున్నారు.ప్రజా సంక్షేమం కోసం ప్రజాపాలన కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మన ముఖ్యమంత్రి మన రేవంత్ రెడ్డి అని అన్నారు.కొడంగల్ ముద్దు బిడ్డ యావత్ తెలంగాణ కు శ్రీరామరక్ష అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ దేశిని ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలసాని రమేష్ గౌడ్,మాజీ ఎంపీపీ మాట్ల రమేష్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మౌటం కుమారస్వామి,తౌటం రవీందర్, పోడేటి బిక్షపతి,ఉప సర్పంచ్ పుల్ల శ్రీనివాస్,కెత్త రవి,బోల్లం రాజిరెడ్డి,ఆడేపు విజయ,చేరాల రోహిత్,పుల్ల శోభన్,మిట్టపల్లి సుభాష్,వంగ రమేష్, సర్పంచులు,ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో ఒక్కటే దరఖాస్తు

కమలాపూర్ నవంబర్ 9 (పిసిడబ్ల్యూ న్యూస్): హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో 1 దరఖాస్తు వచ్చినట్లు ఎంపీడీవో గుండె బాబు తెలిపారు.ఆ ఒక్క దరఖాస్తు పంచాయతీరాజ్ విభాగానికి సంబంధించినదని అన్నారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులన్నీ అన్ని శాఖలు సత్వరమే పరిష్కరిస్తున్నట్లు ఎంపీడీవో గుండె బాబు తెలిపారు.



వెట్టువమ్ 'సెలబ్రేట్ రెసిలియెన్స్'..

ఇంటెన్స్ లుక్‌లో శోభిత



రెండు భిన్నమైన వర్గాల మధ్య జరిగే ఆధిపత్య పోరును సహజంగా తెరకెక్కించడంలో దర్శకుడు పా. రంజిత్ రూటే వేరు. ఆయన నుంచి వస్తున్న లేటెస్ట్ భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ వెట్టువమ్. ఆర్య, దినేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా నుంచి సెలబ్రేట్ రెసిలియెన్స్ పేరుతో మేకర్స్ ఓ మేకింగ్ వీడియోను విడుదల చేశారు. చిన్న గ్లింప్స్‌తోనే సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతోందో క్లియర్ కట్ హింట్ ఇచ్చారు. ఈ వీడియోలో చూపించిన మేకింగ్ షాట్స్ ప్రాజెక్ట్ చూస్తుంటే గ్రాండ్ స్కేల్‌లోనే ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతుంది. ఒక పెద్ద విలేజ్ సెట్ నడుమ వందలాది మందితో ప్లాన్ చేసిన భారీ కొట్లాటలు, గాల్లోకి లేచే కార్లు, బ్లాస్టింగ్‌లు చూస్తుంటే ఫుల్ యాక్షన్ డ్రామా రెడీ అవుతున్నట్లు తెలుస్తోంది. పా. రంజిత్ స్వయంగా మైక్ పట్టుకుని సీన్లను లీడ్ చేయడం, దిలీప్ సుబ్బరాయన్ కంపోజ్ చేసిన రియలిస్టిక్ స్టంట్స్ విజువల్స్ లో మంచి ఇంటెన్సిటీ తీసుకొచ్చాయి. వీడియోలో హీరోల లుక్స్ ప్రాజెక్ట్‌పై ఆసక్తిని పెంచుతున్నాయి. గోధుమ రంగు షర్ట్, గాగుల్స్‌తో మాస్ లీడర్‌లా నడిచివచ్చే ఆర్య, మరో సీన్‌లో తెల్లటి దుస్తుల్లో చేతిలో గన్ పట్టుకుని నిలబడే ఫ్రేమ్స్ అదిరిపోయాయి. మరోవైపు గడ్డంతో ఫుల్ రగ్గడ్ అవతారంలో కనిపించిన దినేష్ ఎనర్జీ కూడా చాలా రాగా ఉంది. వీరిద్దరి పాత్రల మధ్య నడిచే క్లాష్ తెరపై అసలైన థ్రిల్ ఇచ్చేలా కనిపిస్తోంది. ఈ గ్లింప్స్‌లో ప్రత్యేకంగా ఆకట్టుకున్న అంశం శోభితా ధూళిపాళ్ల ప్రెజెన్స్. సాధారణంగా గ్లామరస్ పాత్రల్లో కనిపించే శోభిత, ఇందులో పూర్తి డీగ్లామరైజ్డ్ రగ్గడ్ రోల్‌లో కనిపించి అందరినీ సర్ ప్రైజ్ చేసింది. ఆమె వేసిన మార్షల్ ఆర్ట్స్ ఫైటింగ్ పోజ్, కళ్లలో చూపించిన ఇంటెన్సిటీ చాలా పవర్‌ఫుల్‌గా ఉంది. కథానాయికగానే పరిమితం కాకుండా, ఒక బలమైన పోరాట యోధురాలి తరహా పాత్రను ఎంచుకుని శోభిత తన నటనలోని కొత్త కోణాన్ని చూపిస్తోందనే నమ్మకం కలుగుతోంది.



పూర్ ఫ్యామిలీకి హఠాత్తుగా డబ్బు సంచులు దొరికితే ..

ఓటీటీలో 'ఆల్ పాస్' మూవీ!

కొన్ని కథలు వాస్తవ పరిస్థితులను ప్రతిబింబిస్తూనే వినోదాన్ని పంచుతుంటాయి. సహజత్వానికి దగ్గరగా మానవ స్వభావాలను ఆవిష్కరిస్తూనే ఆలోచింపజేస్తాయి. చాలా కుటుంబాలను దగ్గరగా పరిశీలన చేస్తే ఒక విషయం అర్థమవుతుంది. పేదరిమలో ఉన్నప్పుడు వాళ్లంతా చాలా ప్రేమతో ఉంటారు. అనుకోకుండా వాళ్ల మధ్యకి డబ్బు వచ్చిపడినప్పుడు ఆ ప్రేమ కలుషితం అవుతూ ఉంటుంది. ఇందుకు అతీతంగా వ్యవహరించేవారు సంఖ్య చాలా అరుదనే చెప్పాలి. అలాంటి ఒక కథతో రూపొందిన సినిమానే 'ఆల్ పాస్'. తమిళంలో మోహన్ రంగనాథన్ నిర్మించిన ఈ సినిమాకి మైదీన్ దర్శకత్వం వహించాడు. అక్టోబర్ 9వ తేదీన థియేటర్లలో విడుదలైన సినిమా ఇది. దుష్యంత్ జయప్రకాశ్ .. సెంథిల్ కుమారి.. సుబ్రహ్మణ్యం శివ .. జనని కునశీలన్ .. వినోదిని వైద్యనాథన్ ముఖ్యమైన పాత్రలను పోషించారు. జేమ్స్ వసంతన్ సంగీతాన్ని సమకూర్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ నెల 6వ తేదీ నుంచి అందుబాటులోకి వచ్చింది. ఈ కథ చెన్నైలోని ఒక బస్తీలో జరుగుతుంది. ఈ బస్తీలో మూడు కుటుంబాల వారు చాలా కాలంగా నివసిస్తూ ఉంటారు. ఈ పేదరికాన్ని తట్టుకుని నిలబడాలంటే, తామంతా ఉమ్మడి కుటుంబంగా ఉండటమే మార్గమని భావిస్తారు. అంతా కలిసి ఒకే ఇంట్లో ఎంతో ప్రేమగా నివసిస్తూ ఉంటారు. అదే సమయంలో ఊహించని విధంగా వాళ్ల మధ్యలోకి పెద్ద మొత్తంలో డబ్బు వచ్చిపడుతుంది. అప్పటి నుంచి వాళ్లలో ఎలాంటి మార్పు వస్తుంది? వాళ్లతో ఏమేం చేయిస్తుంది? చివరికి వాళ్లు గ్రహించే నిజం ఏమిటి? అనేది కథ.

అనిరుధ్-కావ్యల పెళ్లి సందడి..

గ్రీస్‌కు బయల్దేరిన తలైవా, మాజీ సీఎం స్టాలిన్



ప్రముఖ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్, సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈవో కావ్య మారన్ వివాహ బంధంతో ఒకటవ్వబోతున్నారు. వీరి వివాహ వేడుక గ్రీస్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్‌గా నవంబర్ 10, 11 తేదీల్లో అత్యంత సన్నిహితుల మధ్య జరగనుంది. ఈ వేడుకకు హాజరయ్యేందుకు సూపర్ స్టార్ రజనీకాంత్, తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఈ రోజు ఉదయం విమానాశ్రయం నుంచి గ్రీస్‌కు బయల్దేరి వెళ్లారు. దీంతో ఈ హై-ప్రొఫైల్ వివాహంపై అందరి దృష్టి నెలకొంది.

కావ్య మారన్, ప్రఖ్యాత సన్ గ్రూప్ ఛైర్మన్ కళానిధి మారన్ కుమార్తె. ఆమె ప్రస్తుతం ఐపీఎల్ ఫ్రాంచైజీ సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈవోగా, సన్ టీవీ నెట్‌వర్క్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. మరోవైపు అనిరుధ్ రవిచందర్ ప్రస్తుతం దక్షిణాది సినిమా పరిశ్రమలో అగ్ర సంగీత దర్శకుడిగా కొనసాగుతున్నారు. ఎంతోకాలంగా వీరిద్దరి వివాహంపై చర్చలు జరుగుతుండగా, ఇప్పుడు అధికారికంగా పెళ్లి వేడుకలు మొదలయ్యాయి.గ్రీస్‌లో జరిగే ఈ వివాహ వేడుకకు కేవలం ఇరు కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితులు మాత్రమే హాజరు కానున్నారు. ఇది పూర్తిగా ప్రైవేట్ కార్యక్రమంగా జరగనుంది. అనంతరం నవంబర్ 21న చెన్నైలో సినీ, రాజకీయ, క్రీడా, వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖుల కోసం భారీ ఎత్తున రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఈ రిసెప్షన్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రికను కావ్య తల్లిదండ్రులు ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయడంతో వేడుక తేదీ ఖరారైంది.చెన్నై రిసెప్షన్‌కు పలువురు అగ్రశ్రేణి ప్రముఖులు హాజరుకానున్నట్లు సమాచారం. అయితే, ఈ వివాహ ఏర్పాట్లపై అనిరుధ్, కావ్యల కుటుంబాల నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. సోషల్ మీడియాలో మాత్రం వీరి వివాహానికి సంబంధించిన వార్తలు, ప్రముఖుల ప్రయాణ దృశ్యాలు వైరల్ అవుతున్నాయి.

ఫెస్టివ్ వైబ్.. ఎలిగెంట్ లుక్ లో మృణాల్ సోయగాలు..



ఫెస్టివల్స్ మొదలయ్యాయి అంటే చాలు సెలబ్రిటీలు అందంగా, సాంప్రదాయంగా ముస్తాబవుతూ అభిమానులకు కన్నుల విందుగా కనిపిస్తూ ఉంటారు. ఈ క్రమంలోనే దంతేరాస్ సందర్భంగా తెలుగు ప్రేక్షకులను సీతామహాలక్ష్మి పాత్రతో కట్టిపడేసిన మృణాల్ ఠాకూర్ తన అధికారిక ఇంస్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో ప్రత్యేక వైరల్ గా మారుతున్నాయి. చీరకట్టులో కనిపించి తన ఎలిగెంట్ లుక్కుతో అభిమానులను మెస్మరైజ్ చేసింది. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ సీమ గుజ్రాల్ కలెక్షన్స్ నుండి ఎంపిక చేసిన ఐవరీ కలర్ డిజైనర్ సారీ కట్టుకొని , తన లుక్ తో అభిమానులను ఆకట్టుకుంది. ఈ జార్జెట్ చీర పై క్లిష్టమైన పైస్లీ ఎంబ్రాయిడరీ డిజైన్ తో రూపొందించారు. మొత్తం అద్దాల పనితనం , పూసల అమరిక చాలా ఆకర్షణీయంగా కనిపిస్తోంది. దీనికి మ్యాచింగ్ గా స్ట్రాపీ స్టైల్ లో నెక్ లైన్ కలిగిన హెవీ మిర్రర్ వర్క్ బ్లౌజ్ జత చేసింది. ఈ ఔట్ ఫిట్ లో మృణాల్ తన లుక్ ను మరింత రాయల్ గా మార్చడానికి మెడలో మ్యాచింగ్ హెవీ చౌకర్ నెక్లెస్ ధరించి పెద్ద చెవిపోగులతో తన అందాన్ని రెట్టింపు చేసుకుంది. మొత్తానికైతే దంతేరాస్ స్పెషల్ సందర్భంగా తన లేటెస్ట్ అవుట్ ఫిట్ తో ఎలిగెంట్గా కనిపించి అభిమానుల హృదయాలను దోచుకుంది .అంతేకాదు మిర్రర్ వర్క్ తో డిజైన్ చేసిన శారీలో దీపావళి మొత్తం మీలోనే కనిపిస్తోంది అంటూ నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.2012లో ముజ్ సే కుచ్ కెహెతి.. ఏ ఖామోషియాన్ అనే హిందీ సీరియల్ ద్వారా నటన రంగంలోకి అడుగుపెట్టిన ఈమె.. 2014లో విట్టిదండు అనే మరాఠీ చిత్రం ద్వారా నటిగా వెండితెరకు పరిచయమైంది. ఆ తర్వాత హిందీ, తెలుగు చిత్రాలలో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది. తెలుగు సినిమా విషయానికొస్తే 2022లో హను రాఘవపూడి దర్శకత్వంలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నేరుగా తెలుగులో చేసిన చిత్రం సీతారామం. ఈ చిత్రం ద్వారా వెండితెరకు సీతామహాలక్ష్మి పాత్రతో పరిచయమై అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఈ సినిమాతో ఏకంగా భారీ బ్లాక్ బాస్టర్ విజయం అందుకోవడంతో వరుసగా అవకాశాలు తలుపు తట్టాయి.ఆ తర్వాత హాయ్ నాన్న, ఫ్యామిలీ స్టార్ వంటి చిత్రాలలో నటించినా.. ఈమె సరైన సక్సెస్ అందుకోలేదు. ఆ తర్వాత డెకాయిట్ చిత్రంలో నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. రీసెంట్ గా పూజ మేరీ జాన్ అనే ఓటిటీ చిత్రంతో ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఇక ప్రస్తుతం రాకాసినిమాలో నటిస్తున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ దీనిపై అఫీషియల్ అనౌన్స్మెంట్ ఇంకా వెలువడలేదు. ఏది ఏమైనా మృణాల్ ఠాకూర్ ఇప్పుడు భాషతో సంబంధం లేకుండా వరుస భాషా చిత్రాలలో నటిస్తూ తన స్టార్ స్టేటస్ ను మరింత పెంచుకునే ప్రయత్నం చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

దీపావళి రోజున కుమ్మేసిన 'రామాయణ'



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా, భారీ బడ్జెట్ తో తెరకెక్కిన పౌరాణిక చిత్రం 'రామాయణ' బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్ల మార్కుకు చేరువై విజయవంతంగా ప్రదర్శితమవుతోంది. ముఖ్యంగా దీపావళి పర్వదినం రోజున ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన లభించడంతో భారీ వసూళ్లు నమోదయ్యాయి.

దీపావళి, ఆదివారం రెండూ కలిసి రావడంతో సినిమా విడుదలైన నాలుగో రోజున ఒక్కరోజే దేశీయంగా రూ.56.15 కోట్ల నెట్ వసూళ్లను ఈ చిత్రం రాబట్టింది. దీంతో 2023లో సల్మాన్ ఖాన్ చిత్రం 'టైగర్ 3' దీపావళి నాడు సాధించిన రూ.44.50 కోట్ల రికార్డును 'రామాయణ' అధిగమించింది. ఇప్పటివరకు దీపావళి పండుగ రోజున బాలీవుడ్‌లో అత్యధిక కలెక్షన్లు సాధించిన చిత్రాల జాబితాలో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.ఈ సినిమా భారత్‌లో తొలి రోజు రూ.64.85 కోట్లు, రెండో రోజు రూ.48.05 కోట్లు, మూడో రోజు రూ.69.80 కోట్లు, నాలుగో రోజు రూ.56.15 కోట్ల నెట్ రాబట్టింది. దీంతో దేశవ్యాప్తంగా మొత్తం నెట్ కలెక్షన్లు రూ.238.85 కోట్లకు చేరగా, గ్రాస్ వసూళ్లు రూ.285.20 కోట్లుగా నమోదయ్యాయి. గతంలో ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' తొలి నాలుగు రోజుల్లో సాధించిన రూ.237 కోట్ల నెట్ మార్కును కూడా 'రామాయణ' దాటేసింది. ఇక ఓవర్సీస్‌లో రూ.214 కోట్ల గ్రాస్ రావడంతో, ప్రపంచవ్యాప్తంగా మొత్తం వసూళ్లు రూ.499.20 కోట్లకు చేరుకున్నాయి. దీంతో అతి తక్కువ సమయంలోనే రూ.500 కోట్ల మైలురాయిని అందుకోవడానికి ఈ చిత్రం సిద్ధమైంది.